లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:314 మంగళవారం 6-1-2026 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ట్వీట్‌కు


# స్పందించిన సీఎం

అమరావతి, జనవరి 5: (లక్ష్యం న్యూస్)

విశాఖపట్నంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రిఫైనరీలో నూతనంగా గా ఏర్పాటు చేసిన రెసిడ్యూ అప్‌గ్రేడేషన్ ఫెసిలిటీ విజయవంతంగా ప్రారంభమైంది. ఇది ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఏపి సాధించిన మైలురాయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ ప్రాజెక్టుపై చేసిన ట్వీట్‌కు చంద్రబాబు ఃఎక్స్ః వేదికగా స్పందించారు. ‹విశాఖ రిఫైనరీ ఆధునికీకరణ ప్రాజెక్టులో భాగంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అత్యంత బరువైన మూడు రియాక్టర్లు ఇక్కడ ఉండటం విశేషం‹ అని ఆయన తన పోస్టులో తెలిపారు. ఈ అప్‌గ్రేడ్ వల్ల ప్రాంతీయ ఇంధన అవసరాలు తీరడంతో పాటు సామాజిక-ఆర్థిక వృద్ధికి కూడా ఊతం లభిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. దేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అంతకుముందు ఈ ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి స్పందిస్తూ.. ఇది దేశీయ ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. దాదాపు 2,200 మెట్రిక్ టన్నుల బరువున్న మూడు భారీ రియాక్టర్లను పూర్తిగా దేశీయంగానే తయారు చేసి, అసెంబుల్ చేశారని ఆయన వెల్లడించారు. 3.55 వీఘీూూ సామర్థ్యం గల ఈ యూనిట్, అత్యాధునిక టెక్నాలజీతో తక్కువ విలువైన ముడి చమురు అవశేషాలను 93 శాతం వరకు అధిక విలువైన ఉత్పత్తులుగా మారుస్తుందని తెలిపారు.తూర్పు తీరంలో అత్యంత పురాతనమైన విశాఖ రిఫైనరీని 1956లో కాల్టెక్స్ ఆయిల్ రిఫైనింగ్ ఇండియా 0.675 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ప్రారంభించింది. 1978 నుంచి ఇది హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ యాజమాన్యంలో నడుస్తోంది.

## మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక మాతృభాష..





గుంటూరు (లక్ష్యం న్యూస్)

-3వ ప్రపంచ తెలుగు మహా సభల సందర్భంగా తపాలా శాఖ కవర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

-3వ ప్రపంచ తెలుగు మహాసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ...

- సినిమా ఈవెంట్లకు వచ్చినట్టుగా 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు పెద్ద ఎత్తున జనం రావడం సంతోషం.

-మాతృభాషకు ఇచ్చే గౌరవ వందనమే ప్రపంచ తెలుగు మహాసభలు.

-తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ పేరుతో వేదిక ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది.

-వందలాది భాషలు ఉన్నా... కేవలం ఆరు భాషలకు ప్రాచీన హోదా లభించింది.. అందులో తెలుగు ఉండడం గర్వకారణం.

-ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారు... ఈ సమావేశానికి కూడా 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం హర్షించదగ్గ విషయం.

-కవిత్రయం నుంచి అష్టదిగ్గజాల వరకు, గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరథి వరకు ఎందరో మహానుభావులు తెలుగు భాష కోసం పని చేశారు... తెలుగు వైభవం చాటారు.

-వేమన, సుమతీ, భాస్కర పద్యాలు మరిచిపోలేం.

-పిల్లలకు తెలుగు భాష పట్ల మమకారం పెంచేలా చేయాలి... తెలుగు భాష ఎక్కడికీ పోదు... శాశ్వతంగా ఉంటుంది.

-అన్నమయ్య, వెంగమాంబ, మొల్ల వంటి వారు భక్తి మార్గంలోనూ తెలుగుకు వెలుగు తెచ్చారు.

-విశ్వనాథ సత్యనారాయణ, సినారె, రావూరి భరద్వాజ వంటివారికి జ్ఞానపీఠ అవార్డులు వచ్చాయి.

-తెలుగును గ్రాంధిక భాష నుంచి వ్యవహారిక భాషకు తెచ్చేందుకు గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని ఎన్నటికీ మరువలేం.

-నేను తెలుగువాడిని... నాది తెలుగుదేశం అని చాటిచెప్పిన ఎకైక నాయకుడు నందమూరి తారక రామారావు.

## భోగాపురం నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ చంద్రబాబు అయితే... జగన్ ఆ క్రెడిట్ తమదనడం హాస్యాస్పదం
### - ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



మంగళగిరి జనవరి 5: (లక్ష్యం న్యూస్)

భోగాపురం ఎయిర్ పోర్టుకు శంఖుస్థాపన చేసింది తెలుగుదేశం ప్రభుత్వమైతే... ఎయిర్ పోర్టు క్రెడిట్ తమదని జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... మంచి పనులు చేస్తే మెచ్చుకోవాలిగానీ.. అడ్డగోలు వాదనలు వద్దన్నారు. కొబ్బరికాయ కొట్టంగానే క్రెడిట్ రాదని జగన్ గ్రహించాలి. గూడుపువలస, భోగాపురం, పులివెందుల, రాష్ట్రంలో ఎక్కడైనా భోగాపురంపై చర్చకు తాము సిద్ధం. వైసీపీ నాయకులు సిద్ధమా? సవాల్ విసురుతున్నాం. జీఎంఆర్ సంస్థను విమర్శించినవారే మీ హయాంలో జీఎంఆర్ కు టెండరివ్వలేదా? ఎవరి సమయంలో విధ్వంసాలు జరిగాయో, ఎవరొచ్చి దాన్ని సరిచేశారో ప్రజలకు బాగా తెలుసు. కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వార్డు మెంబర్ మొదలు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ వరకు ఎన్డీయే గెలుపు ఖాయం. భోగాపురం ఎయిర్ పోర్టును శంఖుస్థాపన చేసిందే తెలుగుదేశం ప్రభుత్వమైతే తామని వైసీపీ నాయకులు బుకాయించడం ఎంతవరకు సమంజసం? భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ ఆలోచన చేసింది చంద్రబాబు ప్రభుత్వమే. నిర్మాణం పూర్తి చేసేది కూటమి ప్రభుత్వం. 2014-19లో సీఎం చంద్రబాబు భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐదేళ్లు జగన్ ప్రభుత్వం దాన్ని మూలన పడేసింది. తరువాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భోగాపురం పనులు పరుగులు పెట్టించింది. 2026 జనవరి 4 వ తేదిన భోగాపురం ఎయిర్ పోర్టులో తొలి ఫ్లైట్ ల్యాండ్ అయింది. ఐదారు నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తవుతుంది. దాదాపు జూన్ నెల నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. జగన్ మాట్లాడే మాటలు.. చేసే ఫేక్ ప్రచారాల పట్ల బాధేస్తుంది. భోగాపురం ప్రాజెక్టుని ప్రధాని మోదీ సహాయ సహకారాలతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే 95 శాతం పనులు పూర్తి చేసింది. మరికొద్ది రోజుల్లో ప్రజలకు అంకితం చేయడానికి సిద్ధం అవుతున్న సమయంలో భోగాపురం ఎయిర్ పోర్టును మేమే సహాయ సహకారాలు అందించామని జగన్ ట్వీట్ చేశాడు. చెప్తుంటే ఆశ్చర్యమేస్తోంది. ఉత్తరాంధ్ర ప్రజానీకం విని నవ్వుకుంటున్నారు. జగన్ కు మతిమరుపు ఉండచ్చేమోగానీ ఉత్తరాంధ్ర ప్రజలకు, అధికారులకు, జర్నలిస్టులకు చంద్రబాబు ఆలోచనలను నేడు కార్యరూపం దాల్చుతున్నారనే విషయం తెలుసు. ఇది కూటమి ప్రభుత్వం ఘనత. ఒకప్పుడు చంద్రబాబు శంషాబాద్ ఏయిర్ పోర్టు ను ప్రారంభించేటప్పుడు గిట్టనివారు అనవసర కామెంట్ చేశారు. ఎర్రబస్సు రాని భోగాపురానికి ఎయిర్ పోర్టా?

### రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయాలన్నదే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత**



మంగళగిరి జనవరి 5: (లక్ష్యం న్యూస్)రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏపీ ఉమెన్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత తెలిపారు. సోమవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పీతల సుజాత మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా వైద్యసేవలందిస్తోంది. 108 వాహనాలు నిమిషాల వ్యవధిలోనే సేవలందిస్తున్నాయి. వైసీపీ హయాంలో108 వాహనాల పనితీరును కాగ్ కూడా తప్పుపట్టిన విషయం అందరికీ తెలిసిందే. కూటమి ప్రభుత్వం కొత్త టెక్నాలజీ, శ్రద్ధతో వైద్యసేవలందిస్తోంది. వైసీపీ ముఠా ఘోరంగా దిగజారిపోతోంది. ఇకనైనా దుష్ప్రచారాలు మానకపోతే వైసీపీని రాష్ట్ర ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయం. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో అత్యాధునిక సౌకర్యాలతో 108, 104 వాహనాలను నడుపుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉత్తమ వైద్యసేవలు అందిస్తోంది. ప్రజలకు మేలు చేయాలనే సత్సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. 104 ద్వారా ప్రజల ఇంటి వద్దకే వెళ్లి దాదాపు 41 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడం కూటమి ప్రభుత్వం ఘనత. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 300కు పైగా కొత్త అంబులెన్స్ లను వినియోగంలోకి తేవడం జరిగింది. వైసీపీ హయాంలో 108 వాహనాలను నిరుపయోగపరిచారు. ఈ వాహనాలపట్ల నిర్లక్ష్యం వహించడంతో అవి తుప్పుపట్టిపోయాయి. అనేక జిల్లాల్లో ఈ సంఘటనలు స్పష్టంగా గమనించొచ్చు. వైసీపీ ప్రభుత్వం తప్పులు చేసి మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని తప్పు పడుతోంది.

## దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణం



**మంగళగిరి జనవరి 5: (లక్ష్యం న్యూస్)**

- సంక్షమం ముసుగులో జగన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షభంలోకి నెట్టినట్లు కాగ్ నివేదిక బట్టబయలు చేసింది
- డూప్లికేట్ చెక్కులు, నకిలీ అకౌంట్లు, జవీఖీ బిల్లులకు అనేక సార్లు చెల్లింపులు పీడీ అకౌంట్లులో ఎన్నో లోపాలను ఎత్తి చూపిన కాగ్ నివేదిక

-లిమిట్ చెక్ లేకుండా 2,545 మందికి అనధికార పింఛన్ల చెల్లింపులతో రూ.218.15 కోట్ల నష్టం చేకూర్చిన జగన్

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావులి

మంగళగిరి:- గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సంక్షమ ముసుగులో ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సంక్షభంలోకి నెట్టారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ధ్వజమెత్తారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెట్టుబడుల ద్వారా కూటమి ప్రభుత్వం నిలబెడుతుందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

**కూటమిపై విశ్వాసంతో రాష్ట్రానికి ప్రపంచ దిగ్గజ సంస్థలు**

"ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను ఇస్తేనే అసెంబ్లీకి వస్తామని చెప్పుకుంటూ ప్రెస్ మీట్‌లతో వైసీపీ నేతలు కాలయాపన చేస్తున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా-జవీజు× తాజాగా ఇచ్చిన నివేదికతో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అనుకూల రాష్ట్రమని స్పష్టమైంది. గడిచిన 9 నెలల్లోనే దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం పెట్టుబడులు ఏపీకే రావడం, దేశంలోనే నెం.1గా నిలవడం గర్వకారణం. ఇది వైసీపీ నేతలకు మింగుడుపడడం లేదు. 975 కి.మీ సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న మన రాష్ట్రంలో నేడు యువనేత తీసుకువచ్చినన్ని కంపెనీలు గతంలో ఎన్నడూ రాలేదు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం
### సీఎం దూరదృష్టి, పట్టుదల, చిత్తశుద్ధికి ప్రతీక

**- ఈ ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే**

**- అని స్పష్టం చేసిన రాష్ట్ర మంత్రులు బి.సి.జనార్థన రెడ్డి, కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి, జనవరి 5: (లక్ష్యం న్యూస్)

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, పట్టుదల, చిత్తశుద్ధకి ప్రతీకగా ఆవిర్భవించిన మహత్తర ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అని రాష్ట్ర మంత్రులు శ్రీ బి.సి.జనార్థన రెడ్డి మరియు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం దిశగా తీసుకున్న అత్యంత కీలక నిర్ణయాలలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఒకటన్నారు. ఈ ప్రాజెక్టుకు కర్త, కర్మ, క్రియ సీఎం శ్రీ చంద్రబాబు నాయుడే అని వారు పునరుదా?టించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో ఇరువురు మంత్రులు పాత్రికేయులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతానికి పారిశ్రామిక, ఆర్థిక, పర్యాటక రంగాలలో విస్తృత అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో 2014 లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాజెక్టును ఆలోచించి ప్రారంభించారన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం మూడు జిల్లాలకు సమాన దూరంలో ఉండే భోగాపురం ప్రాంతాన్ని ఎంపిక చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం నిర్మించాలనే దూరదృష్టితో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. విశాఖపట్నం విమానాశ్రయం నావీ పరిధిలో ఉండడం వల్ల విస్తరణకు అవకాశం లేకపోవడంతో పాటు నగర మధ్యలో ఉండటంతో భవిష్యత్తులో పెరుగుతున్న ప్రయాణ అవసరాలను తీర్చడం అసాధ్యమవుతుందని గ్రహించి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టండం జరిగిందన్నారు. అయితే 2019 లో ప్రభుత్వ మార్పు తర్వాత భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్టు పనులు ఐదు సంవత్సరాల పాటు నిలిచిపోవడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఉత్తరాంధ్ర అభివృద్ధికి విలువైన సమయం వృథా అయిందన్నారు.

అయితే 2024 లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతనిస్తూ కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గౌరవ ప్రధానమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లడం వల్ల మరియు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు వ్యక్తిగతంగా తీసుకున్న శ్రద్ధ ఫలితంగా ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని సాంకేతిక, పరిపాలనా అనుమతులు రావడం జరిగిందన్నారు. ఫలితంగా కేవలం 18 నెలల్లోనే 95% పనులు పూర్తయ్యాయన్నారు. ఇమ్మిగ్రేషన్, జ×ూఖీ సెక్యూరిటీ, రన్‌వే, టెర్మినల్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, లాజిస్టిక్స్, ఎంఆర్‌ఓ (మీుఱఅ్‌వఱఅaవ, =వజూaఱతీ ఉ ూaఱవతీష్ట్ఱుaబశ్రీ) వంటి అన్ని విభాగాల పనులు పూర్తి అయ్యాయన్నారు. 2026 జనవరి 4న తొలి ఫ్లైట్ ట్రయల్ రన్ విజయవంతమై రాష్ట్ర అభివృద్ధికి కొత్త మైలురాయిగా నిలిచిందన్నారు.

రాష్ట్ర రహదారులు ఉ భవనాలు, మౌలికవసతులు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి శ్రీ బి.సి.జనార్థన రెడ్డి మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి ఎన్నో ఆటంకాలు సృష్టించిన ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇప్పుడు తామే నిర్మించామని చెప్పడం రాజకీయ నిస్సిగ్గుకు నిదర్శనమన్నారు. తమ ప్రభుత్వ హయాంలోనే 2019 మే నాటికే భూసేకరణలో 2500 ఎకరాలు పూర్తయ్యాయని, మిగిలిన భూములకు సంబంధించిన కేసులు కోర్టుల్లో ఉన్నాయన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులు మాత్రమే కాకుండా కర్నూల్ ఎయిర్‌పోర్ట్, వెలుగొడ్డు ప్రాజెక్ట్, పోలవరం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా తమ ప్రభుత్వ హయాంలోనే రూపుదిద్దుకున్నాయన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టులు అన్నింటినీ నిలిపివేసి విధ్వంసానికి పాల్పడగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం తిరిగి అభివృద్ధి మార్గంలో నడిపిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు దూరదృష్టి కారణంగానే ఉత్తరాంధ్ర ప్రాంతం భవిష్యత్తులో పారిశ్రామిక, ఆర్థిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుకి కర్త, కర్మ, క్రియ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే అని, రాష్ట్ర అభివృద్ధి ఆయన నాయకత్వంలోనే కొనసాగుతుందనటంలో ఎటువంటి సందేహం లేదని ఆయన అన్నారు.

## బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకువస్తాం

**- జనాభా దామాషా ప్రకారంగా నిధులు కేటాయింపు**

**- ఃఆదరణ-3ః పథకం ద్వారా ఆధునిక పనిముట్లు,టెక్నాలజీని అందజేత**

**- స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో బాగస్వాములవ్వండి**

**- రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత**

**విజయవాడ, తేదీ: 05-01-2025.**

**బీసీ కార్పొరేషన్లకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పూర్వ వైభవం తీసుకువచ్చి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత, జౌళి శాఖామంత్రి ఎస్.సవిత తెలిపారు.**




విజయవాడ రూరల్ జనవరి 5: (లక్ష్యం న్యూస్) విజయవాడ రూరల్ గొల్లపూడి బీసీ సంక్షమ భవన్ లో సోమవారం ఏపీ బెస్త సంక్షమ ఉ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా బొమ్మన్ శ్రీధర్, డైరెక్టర్లు ,బీసీ సంక్షమ శాఖ మంత్రి సవిత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో తొలుత వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత మాట్లాడుతూ...... గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. త్వరలోనే ఃఆదరణ-3ః పథకాన్ని ప్రారంభించి, ఆధునిక పనిముట్లు,టెక్నాలజీని అందిస్తామని చెప్పారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర మంత్రి

# సంపాదకీయం

## ఇండోర్ ఘటన కనువిప్పుకావాలి

ఏమాత్రం ఆలోచన ఉన్నవారైనా సరే, మంచినీళ్ల పైప్‌లైన్ మీద మరుగుదొడ్డి కడతారా? ఇంటింటికీ సరఫరా అయ్యే నీటిలో మురుగు నీరు వచ్చిన కలుస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్లు? అలా కట్టిన మరుగుదొడ్డి గుంత నుంచి పెల్లుబికిన వ్యర్థ జలాలు, ఆ టాయిలెట్ కింద నుంచి వెళ్తున్న ప్రధాన తాగునీటి పైప్‌లైన్‌లో కలవడంతో ఇండోర్‌లో విషాదాన్ని మిగిల్చింది.జీవితాన్ని సంతోషంగా గడపాలంటే ముందు ఆరోగ్యం బాగుం డాలి. ఊరికే జబ్బు పడకూడదంటే జనావాసాల్లో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా ఉండడంతో పాటు ప్రతిఒక్కరూ సురక్షితమైన తాగునీటికి నోచుకోవాలి. ఈ రెండు కరువైన చోట రోగాలు విజృంభించి అకా ల మరణాలకు మూలమవుతాయి. మన దేశంలో చాలా మందికి కనీసం మంచినీరు అందించలేని పరిస్థితుల్లో చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఉండడం ఆలోచించాల్సిన విషయం. ఒక పక్క భారత్ త్వరలో ప్రపంచంలోనే అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుంది అని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ సరైన తాగునీటి కోసం కొట్లాడుతున్న పరిస్థితి కానీ, తాగునీటికి సరైన వసతి లేని గ్రామాలు, పట్టణా లు ఇప్పటికీ దేశంలో చాలానే ఉన్నాయి. దేశంలో దాదాపు ప్రతీ ఏటా 37.7 మిలియన్ల మంది నీటి సంబంధించిన వ్యాధు లతో కాలగర్భంలో కలిసిపోతున్నట్లు తెలుస్తోంది. సగటున దేశంలో రోజూ 585 మంది కలుషిత నీరు తాగడం వలన, నీటి సంబంధించిన వ్యాధులతో మరణిస్తున్నారు అని పలు నివేదికలు పేర్కొంటు న్నాయి.ఇటీవల కాలంలో మహారాష్ట్ర, కర్ణాటక, కేరళలో వరుసగా కలుషిత నీటి ఉదంతాలు చోటుచేసుకోగా తాజాగా స్వచ్ఛ నగరంగా పేరు పొందిన ఇండోర్‌లోని భగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత నీరు తాగడం వల్ల సుమారు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. ప్రజల ప్రాణాలకు కలుషిత వ్యర్థాలతో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చూసే బాధ్యత ప్రభుత్వాలేదనని గుర్తు చేస్తూ ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 2010లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన పరిసరాలను మానవ హక్కుల్లో అంతర్భాగంగా గుర్తించింది. కానీ నిర్లక్ష్యంలో తేలియాడుతున్న అధికార యంత్రాంగం కారణంగా వ్యక్తిగత, గృహావసరాలకు తగినంత మంచినీటిని నిరం తరం పొందే హక్కు జన భారతానికి ఉన్నా లేనట్లుగానే అనిపిస్తున్నది. వరుసగా ఎనిమిదేళ్లపాటు దేశంలోనే శుభ్రమైన నగరంగా పురస్కారాలు పొందిన ఇండోర్‌లోనే పరిస్థితి ఇలా ఉంటే.. చెత్త, మురుగునీటికి ఆవాసాలుగా పేరు పడ్డ హైదరాబాద్, విజయవాడ, వైజాగ్, తిరుపతి, తదితర నగరాల పరిస్థితి ఏమిటనేది ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది.ఏటా 3.77 కోట్ల మంది భారతీయులు కలుషిత నీళ్లలో నుంచి పురుడు పోసుకునే జబ్బుల బారినపడుతున్నారు. 15 లక్షల మంది పిల్లలు డయేరియాతో చనిపోతున్నారు. జల కాలుష్యంతో ప్రజల అనారోగ్యం దెబ్బతింటుండడంతో దేశం ఏడాదికి 7.3 కోట్ల పనిదినాలను నష్టపోతుంది. దానివల్ల భారత్‌కు సంవత్సరానికి 60 కోట్ల డాలర్ల ఆర్థిక నష్టం సంభవిస్తోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ నేటికి అందరికీ కనీసం విద్య, వైద్యం అందుబాటులో లేదు. అక్షరాస్యత అంతంత మాత్రంగానే ఉంది. ఇక మహిళల్లో బహు తక్కువ అక్షరాస్యత ఉన్న మాట వాస్తవం.దేశంలో చాలా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ 'లిక్కర్ కిక్' పైనే ఆధారపడి ఉండడం చాలా దురదృష్టకరమైన విషయం. ఏ ప్రభుత్వాలైన ఆ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని కోరుకోవాలి. కానీ మన ప్రభుత్వాలు ముఖ్యంగా పండగ వేళల్లో, ప్రత్యేక రోజుల్లో మద్యం ఎక్కువగా ఉత్పత్తి చేయడంతో పాటు ఆ మద్యాన్ని బాగా సేవించి, ప్రభుత్వాలకు ఆదాయం పెరగడానికి వీలుగా టైం పొడిగింపు ద్వారా ఎక్కువ మంది తాగుబోతులును తయారు చేసే ప్రయత్నం జరుగుతున్నది. తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలి. దేశం అభివృద్ధి, ఔన్నత్యం ఆ దేశ ప్రజల నైపుణ్యాలపైన ఆధారపడి ఉంటుంది.. ఉత్పత్తి రంగంలో, సేవా రం గాల్లో ప్రజలు పాలుపంచుకోవడం ద్వారా దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుంది... మన పాలకులు కలలు కంటున్న వికసిత్ భారత్ సాధ్యం కావాలంటే, ప్రభుత్వాలు ప్రజల కనీస అవసరాలు తీర్చుకోవడానికి అవసరమైన విద్యను అందించాలి.. వైద్య రంగా న్ని బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. వలసలు తగ్గించాలి.. ఓటు బ్యాంకు రాజకీయాలు మానాలి. ఎప్పుడూ ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలుపై ఆధారపడి బతికే జీవితాల నుంచి బయట పడేందుకు చర్యలు చేపట్టాలి. ఆ విధంగా ప్రభుత్వాలు ప్రజల జీవన స్థాయి మెరుగు పరిచే ఆశయాలను రూపొందించుకుని, ప్రతీ నూతన సంవత్సరం నూతన విధానాలు ద్వారా ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి కొత్త కొత్త ప్రాజెక్టులు రూపొందించి వాటిని అమలు చేయాలి. ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే కలుషిత వ్యర్థాలకు చెక్ పెట్టే ప్రయత్నం జరగాలి. అదే సమయంలో ప్రజలు కూడా ప్రభుత్వాలు ఎలా పనిచేస్తున్నా యో, ఏ లక్ష్యం కోసం తహతహలాడుతున్నారో అర్థం చేసుకోవాలి. ప్రఖ్యాత రష్యా నాయకుడు లెనిన్ చెప్పినట్లు 'పాలకుల వ్యూహాలు గ్రహించలేనంత వరకు ప్రజలు మోసపోతూనే ఉంటారు' అనే విషయం ఇకనైనా మన ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజలను రకరకాల కార్యక్రమాలు ద్వారా మభ్యపెడుతున్న ప్రభుత్వాలకు తగిన రీతి లో ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలి. నేటి పాలకులకు, ప్రభుత్వాలకు తగిన రీతిలో ప్రజలు గుణపాఠం నేర్పడమే మన గురుతర బాధ్యత అని ప్రజలు, జెన్ జెడ్ యువ త గ్రహించాలి.

## అనంత వెంకటరెడ్డి ఆశయాలు భావి తరాలకు మార్గదర్శకం



అనంతపురం: జనవరి 5: (లక్ష్యం న్యూస్)

అనంత వెంకటరెడ్డి ఆశయాలు భావి తరాలకు మార్గదర్శకమని వైయస్ఆర్‌సీపీ నేతలు అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కొనియాడారు. అనంతపురం పట్టణంలో అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి వైయస్ఆర్‌సీపీ నేతలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. అనంత వెంకటరెడ్డి ప్రజాసేవలో చూపిన అంకితభావం, నిస్వార్థ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, విలువలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.?

## మమతా బెనర్జీకి వైయస్ జగన్
# పుట్టినరోజు శుభాకాంక్షలు



తాడేపల్లి జనవరి 5: (లక్ష్యం న్యూస్)

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

## భోగాపురం నిర్మాణానికి కర్త, కర్మ, క్రియ చంద్రబాబు అయితే... జగన్ ఆ క్రెడిట్ తమదనడం హాస్యాస్పదం
### - ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

(మొదటిపేజీ తరువాయి )

అని అప్పుడు వ్యంగంగా మాట్లాడారు. విశాఖ ఎయిర్ పోర్టులో దోమలు, ఈగలు వస్తాయి గాని మనుషులొస్తారా? అని ఉత్తరాంధ్ర ప్రజానీకాన్ని జగన్ అవమానపరిచారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ విషయంలో జగన్ టీం హేళన చేయడం బాధాకరం. భోగాపురం ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ్ అవుతున్నప్పుడు ప్రజలు అశేషంగా ఆహ్వానం పలికారు. దీనిపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేశారు. మా క్రెడిట్ ని ఎన్డీయే కూటమి కొట్టేస్తోందని అంటున్నారు. జగన్ ది క్రిమినల్ మైండ్ ఆ మైండ్ ని ఎవరు కోరుకుంటారు? ఎవరు కొట్టేయగలరు? జగన్ క్రెడిట్ ని చోరీ చేస్తే జైలుపాలు కాక తప్పదు. జగన్ లాగ అవినీతి, దోపిడీ, చోరీ చేయడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అక్రమాలు, విధ్వంసాలు జగన్ కు ఉన్న క్రెడిట్. జగన్ అవినీతి క్రెడిట్ దేశం మొత్తానికి తెలుసు. గూగుల్, ఎయిర్ పోర్టు, ఐటీ, విజినరీ, డెవలప్ మెంట్ అంటే చంద్రబాబే గుర్తుకొస్తారు. ప్రపంచమే ఆయనను గుర్తించింది. ఉత్తరాంధ్ర ప్రజానీకాన్ని అవమానపరిచేవిధంగా జగన్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం చేపట్టడంపట్ల ప్రజలు హర్షిస్తున్నారు. భోగాపురంలోని గుడుపువలసలో వేదికపై జగన్ బహిరంగసభ పెట్టి విమర్శించడాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలి. భోగాపురం ఎయిర్ పోర్టును ఆపుచేస్తామని మాట్లాడారు. కమీషన్లకు కక్కుర్తిపడి భోగాపురం పనులు చంద్రబాబు జీఎంఆర్ సంస్థకు ఇచ్చారని జగన్ విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చి మీరే టెండర్లు అదే జీఎంఆర్ సంస్థకు ఇచ్చిన సందర్భాలున్నాయి. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ఒకే మాట మీద ఉంటాం. వైసీపీలా ద్వంద వైఖరి అవలంబించం. నేనే భోగాపురం నిర్మాణానికి ఇసుక, మట్టి, ఇటుక సప్లయి చేసినట్లు జగన్ మాట్లాడుతున్నాడు. జగన్ ద్వంద వైఖరి అందరికీ తెలిసిందే. జగన్ కు బాధ్యత లేదు. కనీసం ఎలా మాట్లాడాలో తెలియదు. గూగుల్ డేటా సెంటర్ ను కూడా నేనే తెచ్చానన్నారు. క్రెడిట్ ని తీసుకోవాలని చూస్తే ప్రజలు తగిన గుణపాఠం చెప్పి వైసీపీని ఇంట్లో కూర్చోబెట్టారు.గూడుపువలసలో మాట్లాడిన మాటలు విని ప్రజానీకమే ఛీకొడుతున్నారు. మీరుగానీ, మీ వ్యక్తులు ఎవరైనా సరే గూడుపువలస, భోగాపురం, పులివెందులకు లేదా రాష్ట్రంలోని ఏ మూలకైనా సరే రండి. భోగాపురం ఎయిర్ పోర్టుపై చర్చించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఎవరి హయాంలో పర్మిషన్లు వచ్చాయి? ఎన్ని నిధులు మంజూరయ్యాయి, ఎవరు ఆటంక పరిచారో చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. ఉత్తరాంధ్ర కు చెందిన ఏ పౌరుడు రమ్మన్నా వస్తారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం చేసింది చంద్రబాబే. మేం మంచి పనులు ఎవరు చేసినా మెచ్చుకుంటాం. అడ్డగోలు వాగ్వాదాలు చేయం. జగన్ అవగాహనతో మాట్లాడాలి. జగన్ 5 సంవత్సరాల్లో చేయలేని పని తాము 18 నెలల్లో చేసి చూపించాం. కూటమి పాలన పట్ల ప్రజలు జేజేలు కొడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికి పన్నిన పన్నాగమిది. కొబ్బరికాయ కొట్టంగానే క్రెడిట్ రాదు. ఎవరి టైంలో భోగాపురం నిర్మాణం ఆగిపోయింది, ఎవరి టైంలో విధ్వంసం అయింది, ఎవరి టైంలో దోపిడీ జరిగింది, ఎవరొచ్చి దాన్ని సరిచేశారో ప్రజానీకానికి బాగా తెలుసు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులివెందులలో కూడా టీడీపీకి భారీ మెజార్టీ వచ్చింది. వార్డు మెంబర్ నుంచి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ వరకు ప్రతి చోట ఎన్డీయే కూటమి గెలవబోతోంది. ప్రజలు ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు. ఒక అబద్ధం వంద సార్లు చెబితే నిజమయ్యే పరిస్థితులు లేవు. ఇప్పటికైనా జ్ఞానోదయం పొంది జగన్ వాస్తవాలు మాట్లాడాలని కలిశెట్టి అప్పలనాయుడు హితవు పలికారు.

## రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయాలన్నదే
# కూటమి ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి )

అంతేకాక తప్పుడు ప్రచారాలు చేస్తోంది. గత ఐదేళ్లపాలనలో వైసీపీ నాయకులు ఘోరంగా దిగజారారు. వైసీపీ సోషల్ మీడియా ద్వారా కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారానికి పాల్పడుతోంది. సోషల్ మీడియాను దుర్వినియోగపరుస్తోంది. కూటమి ప్రభుత్వమొచ్చాక 300 కొత్త అంబులెన్సులను తెచ్చాం. వైసీపీ ప్రభుత్వంలోకన్నా కూటమి ప్రభుత్వంలో 50 శాతానికి పైగా కొత్త అంబులెన్సులు తెచ్చాం. వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చాం. చంద్రబాబు సారథ్యంలో ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందిస్తుంటే వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజల భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం. వారికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ఆలోచిస్తుంటుంది. 108 వాహనాల ద్వారా వందలాది మంది ప్రాణాలు రక్షంచగలిగాం. రాత్రి, పగలు అనే తేడా లేకుండా 108, 104 వాహనాలు ప్రజలకు సేవలందిస్తున్నాయి. అవసరమైన చోటికి నిమిషాల వ్యవధిలోనే వాహనాలను పంపి ప్రాణాలు కాపాడుతున్నారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఎక్కడైనా సరే నిమిషాల వ్యవధిలోనే ప్రజలకు సేవలు అందుతున్నాయి. గతానికి భిన్నంగా నేడు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుతున్నాయి. చాలా అడ్వాన్స్ టెక్నాలజీని ఉపయోగించి ప్రజల ప్రాణాలు కాపాడటం జరుగుతోంది. ప్రజల ప్రాణాలు తమ ప్రాణాలుగా కూటమి ప్రభుత్వం చూసుకుంటోంది. కొత్త కొత్త వెంటిలేటర్ లు ఏర్పాటు చేయడం జరిగింది. సీపీఆర్ చేయటానికి అత్యాధునికమైన మిషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్ష యంత్రాలు వచ్చాయి. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్ లను అందుబాటులో ఉంచాం. కూటమి ప్రభుత్వం వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పీతల సుజాత అన్నారు.

# భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం
## సీఎం దూరదృష్టి, పట్టుదల, చిత్తశుద్ధికి ప్రతీక

(మొదటిపేజీ తరువాయి )

రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి మరియు మత్స్య శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వమే పునాది వేసిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతం (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు) ఎన్నేళ్ళుగా వెనుకబడిన ప్రాంతంగా పరిగణించబడుతుండగా, ఆ ప్రాంతానికి నిజమైన గౌరవం, గుర్తింపు తెచ్చినది తమ ప్రభుత్వమే అన్నారు. 1982లో ఎన్టీ రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రజల్లో చైతన్యం, అభివృద్ధి ఆరంభమైందని తెలిపారు. ఆ సమయంలో మౌలిక వసతులు లేని ఆ ప్రాంతానికి ప్రాథమిక మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి బాటలో నడిపించినది తమ ప్రభుత్వమే అని ఆయన గుర్తుచేశారు.ఉత్తరాంధ్రలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వాలంటే విమానాశ్రయం అత్యవసరమని భావించి, విశాఖపట్నం ఎయిర్పోర్టు నావీ పరిధిలో ఉండడం వల్ల విస్తరణ సాధ్యం కాదని గ్రహించి, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని స్థాపించాలనే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మూడు జిల్లాలకు సమాన దూరంలో, సముద్ర తీరానికి సమీపంగా, జాతీయ రహదారికి ఆనుకుని ఉండే భోగాపురం ప్రాంతాన్ని ఎంపిక చేయడం ఆయన దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. భూసేకరణ సమయంలో కొంతమంది రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొట్టినా, చంద్రబాబు నాయుడు గారు రైతులతో వందలాది మీటింగ్లు నిర్వహించి వారిని సంతృప్తిపరచి భూసేకరణను విజయవంతంగా పూర్తి చేశారన్నారు. 2014ఉ19 మధ్య కాలంలో అన్ని అనుమతులు, శంకుస్థాపన కార్యక్రమం పూర్తి చేసి భోగాపురం విమానాశ్రయానికి పునాది వేసినదీ తమ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల 2019ఉ24 మధ్య కాలంలో ఐదు సంవత్సరాలు ఈ ప్రాజెక్ట్ నిలిచిపోయిందన్నారు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే 95% పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సమన్వయంతో పనులు వేగవంతమై భోగాపురం ఎయిర్పోర్ట్ ఉత్తరాంధ్ర ప్రాంతానికి గర్వకారణంగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్టు ద్వారా పరిశ్రమలు, పర్యాటకం, ఉపాధి అవకాశాలు విస్తృతంగా మెరుగుపడతాయన్నారు. 2014లో భోగాపురం విమానాశ్రయానికి శ్రీకారం చుట్టిన వారే, 2026 లో దాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో పూర్తి స్థాయి ఎయిర్‌పోర్టుగా జాతిక అంకితం చేయనున్నారన్నారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు సమాదానం చెపుతూ 2019 మే నాటికే దాదాపు 2,500 ఎకరాల భూ సేకరణ పనులు పూర్తయ్యాయని, అందుకు దాదాపు రూ.670 కోట్లు వెచ్చించడమైందన్నారు. తదుపరి 2019-2024 మధ్యకాలంలో మిగిలిన భూ సేకరణ మరియు ఆర్ ఉ ఆర్ పనులకు గాను రూ.249 కోట్లు వెచ్చించడం జరిగిందని తెలిపారు.

# బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకువస్తాం

(మొదటిపేజీ తరువాయి )

స్వయంగా తెలుసుకున్నారని కొనియాడారు. రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో అక్రమ కేసులు, వేధింపులు జరిగాయని, బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అమరావతి రాజధాని పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో ఎన్ఆర్‌జీఎస్ నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. పర్యాటక, పారిశ్రామిక రంగాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నామన్నారు. మత్స్యకారుల ధైర్యాన్ని అభినందిస్తూ, వారి వేట విరామ సమయంలో భృతిని రూ. 10,000 నుండి రూ. 20,000 కు పెంచామని, ప్రమాద బీమాను రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినట్లు గుర్తుచేశారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల ఆధునికీకరణ జరుగుతోందని, మెగా డీఎస్సీ ద్వారా బీసీ వర్గాలకు చెందిన వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరిందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని దీనిలో భాగంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక వృద్ధి సాధించే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రానికి ఎక్కువ పెట్టుబడులు రావడానికి



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్రాండ్ అంబాసిడర్ అని పేర్కొన్నారు. ప్రజలను రెచ్చగొట్టాలని చూసిన వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్పారని మంత్రి అన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారో, ఆ నమ్మకాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని హామీ ఇచ్చారు. బీసీ సోదరులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన బెస్త సంక్షమ ఉ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మన్ శ్రీధర్ , డైరెక్టర్లను మంత్రి అభినందిస్తూ చైర్మన్, డైరెక్టర్లు ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తారని ఆశీస్తున్నామని మంత్రి ఎస్. సవిత ఆకాంక్షంచారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్ర వర్మ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారకరామారావు వేసిన పునాది వల్లే నేడు బీసీలకు పార్టీలో ప్రత్యేక స్థానం లభించిందని అన్నారు. ?ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షమం రెండూ సమాంతరంగా ముందుకు వెళుతున్నాయని, రాబోయే కాలంలో 13 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయని పేర్కొన్నారు.ఃసూపర్ సిక్స్ః పథకాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనీసం మరో 10 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్రాన్ని పాలించాలని ఆయన ఆకాంక్షంచారు. ?ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతుతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెడుతుందని శాసనసభ్యులు ధీమా వ్యక్తం చేశారు. డైరెక్టర్లుగా బెస్తా పవన్ కుమార్, బెస్తా శ్రీనివాసులు, బెస్తా మల్లికార్జున,బెస్తా మనోహర్, చంద్రశేఖర్, కరిమద్దెల భాస్కర్ రావు, కొడిపర్తి శ్రీధర్, మల్లె వెంకట సుబ్బయ్య, పి. అమరావతి, పి. తిరుమగళ్, పళని బొమ్మన, బెస్తా రామాంజనేయులు, సిహెచ్ సోమయ్య, టి. జి. రమేష్ బాబు లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఆఫ్కాఫ్ మాజీ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

# దేశంలో పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణం

(మొదటిపేజీ తరువాయి )

ఫార్చ్యూన్ 500 కంపెనీలు సైతం మన రాష్ట్రలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువస్తున్నాయి. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కఠోర శ్రమ ఫలితంగా నేడు ప్రపంచ స్థాయి కంపెనీలు ఏపీకి వస్తుంటే, వైసీపీకి జీర్ణం కావడం లేదు. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం వైసీపీకి ఇష్టం లేదు. వైసీపీ హయాంలో అసలు పెట్టుబడులు కాదు కదా.. ఉన్న కంపెనీలే పారిపోయే పరిస్థితి నెలకొంది. దానికి ముఖ్య ఉదాహరణ గన్నవరం నియోజకవర్గంలోని అశోక్ లే ల్యాండ్ కంపెనీ మన టీడీపీ హయాంలోనే పూర్తై ప్రొడక్షన్‌కు సిద్ధంగా ఉన్న ప్రభుత్వ విధానాల వలన కంపెనీ ప్రారంభానికి నోచుకోలేదు. నేడు మన ప్రభుత్వం రాగానే ప్రభుత్వంపై విశ్వాసం పెరిగి సంస్థ ప్రారంభానికి ముందుకు వచ్చి ఉత్పత్తి మొదలుపెట్టింది. దీనితో పాటు మరో ఐటి కంపెనీలను మేధా టవర్స్ లో మంత్రి లోకేష్ ప్రారంభించారు. విధానాలపై విశ్వాసం, పాలనపై నమ్మకంతో తరలిపోయిన పెట్టుబడిదారులు సైతం నేడు రాష్ట్రానికి క్యూ కట్టారు. ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడుతుంటే ఇక్కడ మాత్రం.. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు అన్ని ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి" అని తెలిపారు.

**వైసీపీ అక్రమాలను బట్టబయలు చేసిన కాగ్ నివేదిక**

"నాడు జగన్ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై చర్చించుదామంటే వైసీపీ నేతలు అసెంబ్లీకి రావడం లేదు. ప్రజా దర్బార్ అంటూ పులివెందులలో 3 రోజుల డ్రామా ఆడారు గాని, రాష్ట్ర ప్రయోజనాలకై చర్చించేందుకు అసెంబ్లీకి రావడం లేదు. మిగిలిన రోజులు అన్ని జగన్ రెడ్డి ఖాళీగానే ఉంటున్నాడు కాబట్టి కాగ్ ఇచ్చిన నివేదకను ఒకసారి చదువుకోవాలి. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలన్నింటినీ కాగ్ నివేదిక బయటపెట్టింది. జఖీమీలో డూప్లికేట్ బిల్లుల చెక్ లేకపోవడం వల్ల 1,41,917 బిల్లులపై రూ.?968 కోట్లు అదనంగా చెల్లించారు. ఈ చెల్లింపులు 2018 నుంచి 2021 మధ్య జరిగాయి ఉ ఇది వ్యవస్థబద్ధ వైఫల్యం. పెన్షన్ల విషయంలో కూడా లిమిట్ చెక్ లేకపోవడం వల్ల 2,545 మందికి అర్హతకు మించి పెన్షన్లు ఇచ్చారు. మొత్తం నష్టం రూ.218.15 కోట్లు. ఈ పెన్షన్ మోసాల్లో 193 ట్రెజరీ అధికారులు / ఐఐూలు భాగస్వాములయ్యారు. బెనిఫిషియరీ వివరాలు అనధికారంగా మార్చడం వల్ల రూ.43 లక్షల ప్రభుత్వ ఆదాయం దుర్వినియోగం జరిగింది. జఖీమీ బ్యాండ్ ద్వారా 1,44,493్రాణ అకౌంట్లు అనుమతి లేకుండా తెరిచారు.్రాణ అకౌంట్ల నుంచి రూ.71,568 కోట్లు అధికారులకు తెలియకుండానే ల్యాప్స్ చేశారు. దీన్నిబట్టి జఖీమీలో డిజైన్ లేదు, కంట్రోల్ లేదు, బాధ్యత లేదు అని జూా+ తేల్చింది. రాష్ట్ర రెవెన్యూ డెఫిసిట్ రూ.13,899 కోట్ల నుంచి రూ.43,487 కోట్లకు పెరిగింది. రాష్ట్రం అప్పులు తెచ్చి కూడా అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం రూ.రూ.7,244 కోట్లు మాత్రమే. అప్పులు అభివృద్ధికి కాకుండా రోజువారీ ఖర్చులు, పాత అప్పుల చెల్లింపులకే వాడారు. ఫిస్కల్ డెఫిసిట్ రూ.52,508 కోట్లకు చేరింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదంలోకి నెట్టారని కాగ్ స్పష్టం చేసింది. జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రం, ప్రజలపై ఏ మాత్రం బాధ్యత ఉన్నా కాగ్ నివేదిక, లెక్కలకు సమాధానం చెప్పాలి. ఇన్ని చేసింది చాలక నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులపై విషం చిమ్ముతారా?" అని దుయ్యబట్టారు.

**పిపిపి విధానంపై నాతో బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా?**

"దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో పిపిపి విధానం ద్వారా మెడికల్ కాలేజీలు అభివృద్ధి చెందుతున్నాయి. పంజాబ్‌లో 1999 నుండి పంజాబ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కళాశాల, పశ్చిమ బెంగాల్‌లోని 2021 నుండి శాంతి నికేతన్ మెడికల్ కాలేజీ, ఉత్తరప్రదేశ్‌లో ఎంసి మెడికల్ కాలేజీ పిపిపి విధానంలో అభివృద్ధి చెందుతున్నాయి. పిపిపి విధానం బేష్ అని, వీటి ద్వారా మెడికల్ కాలేజీలు వేగంగా అభివృద్ధి చేయవచ్చని కేంద్ర ప్రభుత్వం సైతం స్పష్టం చేసినా వైసీపీ మాత్రం పిపిపి మోడల్‌పై బురద జల్లుతుంది. కోటి సంతకాలు అంటూ డ్రామాలు ఆడి మెడికల్ కాలేజీల నిర్మాణంపై ప్రజలను మభ్య పెట్టాలని వైసీపీ నేతలు ప్రయత్నించారు. అసలు జగన్ రెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉండుంటే నీ సలహాదారులకు ఖర్చు పెట్టిన రూ.680 కోట్లతో ఒక కాలేజీని వేగంగా పూర్తి చేసి పేద విద్యార్థులకు వైద్య విద్యను అందించవచ్చు. రుషికొండపై ఖర్చు చేసిన రూ.500 కోట్లతో ఇంకో కాలేజీని పూర్తిచేయొచ్చు. అసలు ఏ సలహాదారుడు సలహా ఇచ్చాడేమో గాని గెస్ట్ హౌస్ పేరుతో రూ.500 కోట్లు వృధా చేశారు. ఈ ప్యాలెస్‌ను నేడు ఏమి చేయాలో కూడా అర్థం గాక తలలు పట్టుకుంటున్నాము. మధ్యప్రదేశ్‌లో దార్, బీటల్, కట్నీ, పానా, గుజరాత్‌లో బ్రౌన్ ఫీల్డ్ 7 మెడికల్ కాలేజీలు పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చెందుతున్నాయి. ఇటువంటి మోడల్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకించడం దారుణం. ఎక్కడైతే పిపిపి మోడల్‌లో మెడికల్ కాలేజీలు అభివృద్ధి చెందుతున్నాయో ఆ ప్రాంతాలు పిపిపి విధానంపై సంతకాల సేకరణ చేసి రాష్ట్రపతికి ఇవ్వాలి" అని అన్నారు.

**చంద్రబాబు నడిపిన అభివృద్ధి బాటలోనే యువనేత పయనం**

"హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా మార్చిన నాయకుడు చంద్రబాబు. మైక్రోసాఫ్ట్‌ను తీసుకొచ్చి దేశానికి ఐటి క్యాపిటల్‌గా హైదరాబాద్‌ను నిలిపారు. హైటెక్ టవర్ నిర్మాణం అంటే కేవలం బిల్డింగ్ నిర్మాణం అని వైసీపీ నేతలు అనుకుంటారు. ఒక్క హైటెక్ టవర్ నమూనా ద్వారా ప్రపంచ దిగ్గజ కంపెనీలు, ఫార్చ్యూన్ 500 కంపెనీలను హైదరాబాద్‌కు తీసుకొచ్చి లక్షల కోట్లలో ఐటి ఎక్స్ పోర్ట్స్ జరగడానికి కారణం అయ్యారు. ఈ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విప్లవం తీసుకొచ్చారు. అదే బాటలోనే యువనేత, మంత్రి లోకేష్ బాబు కూడా పయనమవుతున్నారు. విశాఖకు టెక్ దిగ్గజం గూగుల్‌ను తీసుకొచ్చి పెట్టుబడులకు స్వర్గధామిగా ఏపీని నిలిపారు. విద్య రంగంలో నూతన సంస్కరణలకు ఆద్యం పోశారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు, కంపెనీలను ఆకర్షించి యువతకు ఉద్యోగాలు సృష్టిస్తున్నారు" అని చెప్పుకొచ్చారు.

**భోగాపురంపై వైసీపీ క్రెడిట్ చోరీ**

"భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణంపై వైసీపీ నేతలు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. 2019 ఎన్నికలకు ముందు భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనివ్వమని, భూములిచ్చిన రైతులకు తిరిగి భూమి ఇస్తామని, అక్రమంగా సంపాదించుకోవడానికే జీఎంఆర్‌కు అంటూ విషం కక్కిన జగన్ రెడ్డి నేడు ఏ రకంగా క్రెడిట్ చోరీకి పాల్పడతాడు. ఐదేళ్లు భోగాపురం నిర్మాణాన్ని గాలికి వదిలేశారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రిగా ఉన్న కింజరాపు రామ్మోహన్ నాయుడు గారి నేతృత్వంలో భోగాపురం విమానాశ్రయం వేగంగా నిర్మాణం జరుగుతుంది. దాంట్లో భాగంగానే నిన్న రన్ వేపై ట్రైల్ రన్ విజయవంతంగా పూర్తి చేసుకున్నాం" అని హర్షం వ్యక్తం చేశారు.

# వైసీపీ నేతల అక్రమాలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**- మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ సహకారంతో వారసత్వ భూమి కబ్జా.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి**
**- వైసీపీ నేత భూ దోపిడీ.. చర్యలు తీసుకోవాలంటూ వినతి**
**- గత ప్రభుత్వ హయాంలో వాలంటీర్ సహాయంతో భూమి ఆక్రమణ**
**- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నేతలు**
**- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ**





మంగళగిరి జనవరి 5: (లక్ష్యం న్యూస్)

పల్నాడు జిల్లా మాచర్ల మండలం రాయవరం గ్రామానికి చెందిన కామిశెట్టి చెన్నకేశవరావు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..తమ గ్రామంలో తన పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన సర్వే నెం.363లో య.2.50 సెంట్ల సాగుబడి భూమిని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొందరు నాయకులు అధికారుల అండతో అక్రమంగా దస్తావేజులు సృష్టించి వేరొకరి పేరుపై నమోదు చేయించారు. ఈ భూమి 2009లో తన భార్య కామిశెట్టి లక్ష్మ నర్స పేరుపై రిజిస్ట్రేషన్ చేయించగా, సొసైటీ బ్యాంక్, ఎస్‌బీఐలలో తనఖా పెట్టి రుణాలు తీసుకొని, ప్రభుత్వ రుణమాఫీ కూడా పొందాం. 2022 వరకు భూమి తన భార్య పేరుపైనే ఉండగా, అదే సంవత్సరంలో అక్రమంగా య.1.50 సెంట్లు వేరొకరి పేరుకు మార్చి, ప్రస్తుతం ఆన్లైన్‌లో కేవలం య.1.00 సెంట్లు మాత్రమే చూపుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని నేతలు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణలకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం అంబేద్కర్ నగర్ గ్రామానికి చెందిన సాలమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.28లో య.4.50 సెంట్ల భూమిని తమ కుటుంబం గత 60 సంవత్సరాలుగా సాగు చేస్తోంది. ఈ భూమికి సంబంధించిన ఒరిజినల్ సాగు పత్రాలను గతంలో తహసిల్దార్ వాడల వీరయ్య ఎంక్వయిరీ పేరుతో తీసుకొని తిరిగి ఇవ్వలేదు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ కీలక పాత్ర పోషించి గోగిరెడ్డి అంకమ్మ భర్త నారాయణరెడ్డి, షేక్ కరీముల్లా బేగ్, కొత్తమాను సురేష్ లు ఒక ప్రణాళిక ప్రకారం తమ భూమిని అక్రమంగా కబ్జా చేయించారు. భూమిలోకి వెళ్లనివ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ విషయమై కలెక్టర్ కార్యాలయంలో పలుమార్లు అర్జీలు ఇచ్చినా న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం అల్వాల గ్రామానికి చెందిన పెద్దయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.132/1లో 1.88 ఎకరాల భూమిని 1980లో ప్రభుత్వమే తమ తండ్రి టి. వెంకన్న పేరుపై పట్టా మంజూరు చేసింది. అయితే గ్రామానికి చెందిన వైసీపీ నేత అనుచరుడు రామకృష్ణ రాజకీయ కక్షతో తమ పొలాన్ని అక్రమంగా కబ్జా చేశారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి అధికారుల వరకు పలుమార్లు అర్జీలు ఇచ్చినా ఇప్పటివరకు న్యాయం జరగలేదు. తమ కుటుంబం తెలుగుదేశం పార్టీకి చెందినదని, భార్య గంగా జన్మభూమి కమిటీ మెంబర్‌గా పనిచేసిందని, తాను టీడీపీ క్రియాశీలక కార్యకర్తగా ఉన్నందునే బెదిరింపులు, కబ్జాలు జరుగుతున్నాయి. కావున పట్టా భూమిని రక్షించి, అక్రమంగా కబ్జా చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి మండలం చాటగోట్ల గ్రామానికి చెందిన మస్తానయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ తల్లిదండ్రుల పేరిట గ్రామంలో సర్వే నెం.102/2లో య.2.50 సెంట్ల భూమి ఉండగా, తల్లిదండ్రుల మరణానంతరం వారసత్వంగా తమ చెందాల్సి ఉంది. అయితే గ్రామానికి చెందిన చిదదల సూదాకర్ అనే వ్యక్తి, ఎలాంటి ఆధారాలు లేని చిదదల మంగమ్మ పేరుతో దొంగ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫిట్ తయారు చేయించి, గత ప్రభుత్వంలో వాలంటీర్ సహాయంతో తమ డేటాను అక్రమంగా ఉపయోగించుకున్నారు. దీనివల్ల తమ వారసత్వ భూమిపై హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. కావున అక్రమంగా తయారైన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫిట్‌ను వెంటనే రద్దు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని తమ భూమిని తమకే దక్కేలా న్యాయం చేయాలని కోరాడు.పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామానికి చెందిన అన్నదాసు నాగలక్ష్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన తండ్రి తవిటి రామ మోహనరావు కట్నంగా ఇచ్చిన 1.26 1/2 సెంట్ల భూమిని తన పేరుపై చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకుని 5 సంవత్సరాలు గడిచినప్పటికీ, తన అన్నయ్య తవిటి వీరాంజనేయులు అకారణంగా ఆర్డీవో కార్యాలయంలో అభ్యంతరం నమోదు చేయించాడు. తన అన్నయ్య వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తి తాము టీడీపీకి చెందినవారమన్న కారణంతో ఎటువంటి విచారణ లేకుండా అధికారులు అభ్యంతరాలు స్వీకరించడం అన్యాయం. రాజకీయ కక్షతో తమపై ఈ చర్యలు తీసుకుంటున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.మార్కాపురం జిల్లా బెస్తవారిపేట మండలం వంగపాడు గ్రామానికి చెందిన వెంకటరెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.170లో 0.50 సెంట్లు (ఖాతా నెం: 672) విస్తీర్ణంలో భూమి ఉంది. ఈ భూమి గతంలో ఆన్లైన్ రికార్డుల్లో తమ పేరుమీదే నమోదై ఉంది. అయితే సుమారు మూడు సంవత్సరాల క్రితం కామిరెడ్డి వెంకట రంగా రెడ్డి, కామిరెడ్డి రంగా రెడ్డి, సిలార్ సాహెబ్ లు కలిసి ఎలాంటి చట్టబద్ధ ఆధారాలు లేకుండానే అక్రమంగా భూమి రికార్డులను మార్చి తమ పేర్లకు నమోదు చేయించుకున్నారు. అంతేకాకుండా షేక్ కాశింబి అనధికారికంగా భూమిలోకి ప్రవేశించి సోలార్ తీగలను కత్తిరించడం, పంటను నాశనం చేయడం, కుటుంబ సభ్యులను బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ ఘటనలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీస్కుల్లినా ఇప్పటివరకు ఎటువంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన మాచుపల్లి రామయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ ప్రతీకార చర్యలుగా తమపై తమ తండ్రిపై తప్పుడు కేసులు నమోదు చేయించారు. క్రిష్ణవేణి, మనోహర్ తదితరులు లంచాలతో వ్యవహరించి తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురిచేశారు. తమ అనుమతి లేకుండా 2019 ఆగస్టు 11న తమ భార్య మాచుపల్లి శ్రీలక్ష్మని బలవంతంగా తీస్కుళ్లారు. ఇప్పటివరకు ఆమెను ఇంటికి పంపలేదు. ఈ కారణంగా తమ తల్లి ఆరోగ్యం క్షణించి చూపు తగ్గింది. పిల్లలు (13, 11 సంవత్సరాలు) వెంకటగిరిలో చదువుతున్నారు. హైకోర్టులో కేసు గెలిచినా, ఇప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోలేదు. కావున తప్పుడు కేసులు రద్దు చేసి, ఈ సంక్రాంతికి పోలీస్ కౌన్సిలింగ్ నిర్వహించి తమ భార్యను ఇంటికి పంపేలా న్యాయం చేయాలని కోరారు.అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లి గ్రామానికి చెందిన శ్రీరామమూర్తి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 179, 180, 178, 160లకు సంబంధించిన భూములను 42 ప్రకారం విస్తీర్ణం చూపించి రీసర్వే ప్రకారం సరైన విస్తీర్ణాన్ని చూపకుండా రికార్డులు మార్చారు. సబ్బవరపు దేముడు ఏకపక్షంగా వ్యవహరిస్తూ, సర్వే నెం.179-13లో 50 సెంట్లు ఉంటే 27 సెంట్లు మాత్రమే చూపించి మిగిలిన భూమిని తొలగించారు. అలాగే బాధిత కుటుంబానికి చెందిన భూమిని ఖాతా నెం. 893తో అన్యాయంగా ఆన్లైన్ చేయడం, సరైన సర్వే లేకుండా రికార్డులు మార్పు చేయడం వల్ల తీవ్ర నష్టం జరుగుతోంది. కావున సంబంధిత అధికారులు వెంటనే గ్రామ సర్పంచ్, సభ్యుల సమక్షంలో రీసర్వే నిర్వహించి, తప్పుగా ఆన్లైన్ చేసిన భూమి రికార్డులను రద్దు చేసి చట్టబద్ధంగా సరిచేసి న్యాయం చేయాలని కోరారు. వైఎస్ఆర్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం సంచర్ల గ్రామానికి చెందిన రవణమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.205/2, ఎ.2.13 సెంట్ల తన స్వంత భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారు. సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని 10 సార్లు స్పందనలో ఫిర్యాదులు, చలానా చెల్లించినా ఇప్పటివరకు సర్వే జరగలేదు. ఆక్రమణదారులు రెవెన్యూ, పోలీస్ అధికారులతో కుమ్మక్కై లంచాలు ఇచ్చి సర్వే అడ్డుకుంటూ తమపై తప్పుడు కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. ఒక సంవత్సరం నుంచి తమ పొలం బీడుగా ఉండగా ఆక్రమణదారులు సాగు చేసుకుంటున్నారు. కావున సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, వెంటనే సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి భూమిని అప్పగించాలని కోరారు.ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం కనసానపల్లి గ్రామానికి చెందిన శివరామకుమారి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.139/5దీలో 1.17 సెంట్ల భూమిని అకారణంగా 22-ూ జాబితాలో చేర్చడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.ఈ భూమికి సంబంధించి ఈ పాసు బుక్, అడంగల్, ఈసీ తదితర అన్ని చట్టబద్ధ పత్రాలు తమ పేరుపైనే ఉన్నప్పటికీ 22-ూ జాబితాలో ఉండటంతో రిజిస్ట్రేషన్ జరగక, భూమిని విక్రయించలేని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా కుటుంబ జీవనం దెబ్బతిని, ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేని దుస్థితికి చేరుకున్నాం. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా తమయందు దయవుంచి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.తిరుపతి జిల్లా సత్యవేడు మండలం గొల్లపాళ్యం గ్రామానికి చెందిన కరుణాగరణ్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ తాత కాలం నుంచి వారసత్వంగా వచ్చిన సర్వే నెం.176/1లోని భూమి తల్లిదండ్రుల మరణానంతరం తనకు చెందింది. ఆరోగ్య సమస్యల కారణంగా యూపీ రాష్ట్రంలో చికిత్స పొందుతూ బయట ఉండగా. సిద్ధప్ప, ఫ్లోనీ అనే వ్యక్తులు తన భూమిని అక్రమంగా ఆక్రమించి అనంతరం శ్రీ సిటీ సంస్థకు విక్రయించారు. ఈ భూమికి సంబంధించిన వ్యవసాయ కార్డు తదితర ఆధారాలు తన వద్ద ఉన్నాయి. కావున అక్రమంగా ఆక్రమించి విక్రయించిన భూమిని తిరిగి తనకు అప్పగించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరాడు.మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంకు చెందిన తూమాటి చెన్న కేశవులు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 28లో ఉన్న ప్రభుత్వ వాగు భూమి (సుమారు 2 ఎకరాలు)లను మొగల సబీహా బేగం, కరీముల్లా అక్రమంగా ఆక్రమించి పక్కన ఉన్న ప్రైవేట్ భూములతో కలిపి రియల్ ఎస్టేట్ పేరుతో ప్లాట్లు వేసి, సిమెంట్ రోడ్లు, ప్రహరీ గోడలు నిర్మించి అమ్మకానికి పెట్టారు. గతంలో తహసీల్దార్ కు ఫిర్యాదు చేయగ కొంత మేర గోడలు తొలగించినప్పటికీ ఆ అధికారి బదిలీ అయిన తర్వాత మళ్లీ ప్రభుత్వ భూమిలోకి చొరబడి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. కావునా వారిపై చర్యలు తీసుకోని ప్రభుత్వం భూమిని కాపాడాలని కోరాడు.పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామానికి చెందిన సుబ్బయ్య గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం.304-58లో య.1.19 సెంట్ల భూమి కలదు. అందులో య.0.60 సెంట్లు మాత్రమే ఆన్ లైన్ లో చూపిస్తుంది. మిగతా భూమిని ఆన్ లైన్ లో ఎక్కించమని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేయగ ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక మాతృభాష..









(మొదటిపేజీ తరువాయి )

-తెలుగు వారిని మద్రాసీలని పిలిచే రోజుల్లో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్.
-తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని పోరాడి మరణించిన అమరజీవి పొట్టిశ్రీరాములను మరువలేం.
-రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేందుకు... పదవిని త్యాగం చేసిన బూర్గుల కృష్ణారావు ఎప్పుడూ గుర్తుంటారు.
-ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాషకు కృషి చేసిన రామోజీరావును తెలుగు జాతి మరువదు.
-తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడుకోవాలంటే భాషను కాపాడాలి.
-దేశంలో ఆర్థిక సంస్కరణలు తెచ్చిన పీవీ నరసింహారావు మన తెలుగువాడే.
-మన భాష, యాస, సంధులు, సమాసాలు, సామెతలు, పొడుపు కథలు మనకే ప్రత్యేకం.
-అందుకే దేశ భాషలందు తెలుసు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయులు తెలుగు భాషను కీర్తించారు.
-తమిళనాడు, కర్ణాటక, ఒడిస్సా, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో తెలుగు చదివే వారు ఉన్నారు.
-మాతృభాష అమ్మతో సమానం... మాతృ భాషలో చదువుకున్న వారి జీవితంలో రాణిస్తారు.
-ప్రపంచ మహాసభల సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం... వారికి అవార్డులు ఇవ్వడం శుభ పరిణామం.
-ఆంధ్ర సారస్వత పరిషత్ తెలుగు భాషకు, తెలుగు జాతికి చేస్తున్న మేలు అభినందనీయం... ఆంధ్ర సారస్వత పరిషత్ కు అండగా ఉంటాం.
-హిందీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో మాట్లాడే భాష తెలుగే.
-మాతృభాష మన మూలాలకు సంకేతం... ఇంగ్లిష్ అవసరమే కానీ... మాతృభాషను మరిస్తే.. మనల్ని మనమే మరిచిపోయినట్టు అవుతుంది.
-టెక్నాలజీ వల్ల తెలుగు భాష కనుమరుగవుతుందనే భయం వద్దు... టెక్నాలజీ వల్ల తెలుగు భాషను కాపాడుకోవడం చాలా సులభం.
-రాజమండ్రిలో పొట్టి శ్రీరాములు పేరుతో తెలుగు విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నాం.
-ఎన్టీఆర్ ఆత్మగౌరవాన్ని ప్రబోధించారు... నేను ఆత్మవిశ్వాసంతో వెళ్లాలని పిలుపు ఇచ్చాను.
-తెలుగు జాతికి నేను శాశ్వతంగా రుణపడి ఉంటాను.
-తెలుగు జాతి కొన్ని సందర్భాల్లో కలిసి ఉన్నాం.. కొన్ని సందర్భాల్లో విడిగా ఉన్నాం... ఇప్పుడు మళ్లీ తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయి.
-తెలుగుజాతికి అభివృద్ధికి నేను కృషి చేస్తాను.
-ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన వ్యక్తి పీవీ నరసింహారావు అయితే... ఆ రోజుల్లో ఐటీని అందిపుచ్చుకున్న ఘనత తెలుగు జాతిదే.
-దేశంలో ఒకరి భాషను మరొకరు గౌరవించుకోవాలి. ఏ భాష ఎక్కువా, తక్కువ కాదు. మాతృభాషలో అభ్యసించిన వారే అత్యంత ప్రతిభావంతులవుతారు
-తెలుగు భాష కోసం కృషి చేస్తున్న ఆంధ్ర సారస్వత పరిషత్ సేవలు అభినందనీయం
-4వ ప్రపంచ తెలుగు మహాసభలను మారిషస్‌లో నిర్వహించడం సంతోషదాయకం
-హిందీ తర్వాత ఎక్కువ రాష్ట్రాల్లో మాట్లాడే భాష తెలుగే. మాతృ భాషలో రాణిస్తే దేనిలోనైనా రాణించవచ్చు
-టెక్నాలజీతో భాష కనుమరుగు కావటం లేదు. భాషను కాపాడుకోవటం మరింత సులభం అవుతుంది
-త్యాగధనుల్ని జాతి నిరంతరం గుర్తించుకునేలా వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తాం
-ఆత్మగౌరవం అని అన్న ఎన్టీఆర్ పిలుపు ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారి ఆత్మవిశ్వాసం గురించి నేను మాట్లాడుతున్నాను
-ఉమ్మడి రాష్ట్రంలోనూ, విభజన తర్వాత కూడా ఏపీలో ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవలందించే భాగ్యం కలిగింది
-తెలుగు మాట్లాడే ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో ఉన్న ప్రజలందరి అభివృద్ధే నాకు ముఖ్యం
-30 ఏళ్ల క్రితం తీసుకున్న నిర్ణయంతో ఐటీలో తెలుగువాళ్లు ప్రపంచ వ్యాప్తంగా సత్తా చాటుతున్నారు
-ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తెలుగు బిడ్డ పీవీ నర్సింహారావు అయితే.. ఐటీని అందిపుచ్చుకుని మన యువతకు, తెలుగు రాష్ట్రాలకు సంపద సృష్టించాం
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
-ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్-1గా ఉండాలి... దీనికి నేను కట్టుబడి ఉన్నాను.
-తెలుగు జాతి నెంబర్-1గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలి.
-తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలున్నా... తెలుగే మాతృభాష.
-రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుంది.
-ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారు.
-కల్వకుర్తి లిఫ్ట్, ఎఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను నేను పూర్తి చేశాను.
-కృష్ణా డెల్టా మోడ్రనైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశాం.
-గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టాం.
-ఆంధ్ర ప్రాంతంలో చాగల్నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తెచ్చాం.
-పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చాం.
-విభజన తర్వాత పోలవరానికి ప్రత్యేక నిధులిచ్చారు, ప్రత్యేక చట్టం రూపొందించారు.
-గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదుల నుంచి 6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయి.
-గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయి... గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా అడ్డు చెప్పలేదు.
-విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదు.
-ప్రతేడాది గోదావరి నుంచి సముద్రంలోకి 3వేల టీఎంసీల నీళ్లు వృధాగా పోతున్నాయి.
-కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుంది.
-ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలి.
-తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదు.
-ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడ్డం లేదు.. ఐక్యత గురించే మాట్లాడతాను.
-నీటి విషయంలోనైనా, సహకారం విషయంలోనైనా తెలుగువారంతా కలిసి ఉండాలి.
- ప్రపంచ మహాసభలకు హాజరైన ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీగా పరిగణిస్తాం.
-విలువలు నేర్పేది సంస్కృతి.. ఆ సంస్కృతి మూలం భాష.. అందుకే భాషాభివృద్ధికి నేను పూర్తి సహకారం ఇస్తాను.
-వివిధ దేవాలయాల్లో ఆస్థాన విద్వాంసులను, ఆస్థాన కవులను నియమించాలని కోరారు.. దానిపై నిర్ణయం తీసుకుంటాం.
-మాతృభాషాభివృద్ధికి, తెలుగు జాతి ఔన్నత్యానికి పూర్తిగా సహకరిస్తాం.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
మంగళవారం 6-1-2026

# వైయస్ జగన్‌కు మంచి పేరు వస్తోందనే చంద్రబాబుకు అసూయ



నంద్యాల జిల్లా జనవరి 5: (లక్ష్యం న్యూస్)
వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సీఎం నారా చంద్రబాబునాయుడుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గారికి ప్రజల్లో మంచి పేరు వస్తోందనే అసూయతోనే చంద్రబాబు రాయలసీమకు ఎంతో కీలకమైన ఎత్తిపోతల పథకాన్నిఅడ్డుకుంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ ప్రజల త్రాగునీటి, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఎత్తిపోతల పథకాలను కావాలని నిలిపివేసి సీమను మళ్లీ కరువులోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని కాటసాని రామిరెడ్డి మండిపడ్డారు. ఇది రాయలసీమ అభివృద్ధికి వ్యతిరేకంగా తీసుకున్న దుర్మార్గపు నిర్ణయమని, ప్రజల జీవనాధారాలపై దాడితో సమానమని వ్యాఖ్యానించారు. బనగానపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సీఎం నారా చంద్రబాబునాయుడుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాయలసీమకు సంబంధించిన కీలక అంశాల్లో చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరు తీరని ద్రోహానికి నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు.సీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టే ఆధికారం ఎవరిచ్చారు?రాయలసీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టుపెట్టే అధికారం చంద్రబాబుకు ఎవరిచ్చారని కాటసాని రామిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. సీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టి రాజకీయ కక్షతో వ్యవహరించడం సరికాదని హెచ్చరించిన ఆయన, ఈ వైఖరిని వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. రాయలసీమ హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని, ప్రజల తరఫున చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలదీస్తామని కాటసాని రామిరెడ్డి స్పష్టం చేశారు. చీకటి ఒప్పందాల ద్వారా రాయలసీమ ప్రయోజనాలను చంద్రబాబు తాకట్టు పెట్టారని, ఇది సీమ ప్రజలపై చేసిన ఘోరమైన అన్యాయమని కాటసాని రామిరెడ్డి మండిపడ్డారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గారికి మంచి పేరు వస్తోందనే అసూయతోనే సీమ ఎత్తిపోతల పథకాలపై చంద్రబాబుకు అక్కసు పెరిగిందని విమర్శించారు. విద్యుత్ పేరుతో శ్రీశైలం ప్రాజెక్ట్‌ను తెలంగాణ ఖాళీ చేస్తుంటే కూటమి ప్రభుత్వం నోరు మెదపడం లేదని, ఇది రాష్ట్ర ప్రయోజనాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆక్షేపించారు. చంద్రబాబు పాలన రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమకు వెన్నుపోటు లాంటిదని, కరువు నేలకు మరణ శాసనం రాస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురుదక్షిణ ఇవ్వాల్సిన శిష్యుడే గురువుకే పంగనామాలు పెట్టినట్లుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చంద్రబాబు వ్యవహారం ఉందని ఆరోపించారు. రాయలసీమ ప్రాంత ప్రయోజనాల కోసం అయినా ఈ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు సీఎం చంద్రబాబుపై ఒత్తిడి తీసుకురావాలని కాటసాని రామిరెడ్డి సూచించారు. సీమ హక్కుల కోసం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండం సూర్య ప్రకాశ్ రెడ్డి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, అంబటి రవికుమార్ రెడ్డి, సన్నల జనార్దన్ రెడ్డి, లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విింజమూరు ఎంపీపీ ఎన్నికలో ఉద్రిక్తత





**నెల్లూరు జిల్లా 999**
వింజమూరు మండలంలో నిర్వహించిన ఎంపీపీ ఎన్నికలు తీవ్ర ఉద్రిక్తతకు దారి తీశాయి. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్తున్న వైయస్‌ఆర్‌సీపీ ఎంపీటీసీల కారుపై టీడీపీ గూండాలు దాడి చేసిన ఘటన సంచలనంగా మారింది. ఈ దాడికి టీడీపీ ఎమ్మెల్యే కాకర్ల వర్గీయులే కారణమని వైయస్‌ఆర్‌సీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఎంపీపీ ఎన్నికలో ఓటేయడానికి వెళ్తున్న సమయంలో ఎంపీటీసీలను అడ్డుకుని దాడి చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. టీడీపీ గూండాల దాడిలో మహిళా ఎంపీటీసీ రత్నమ్మకు గాయాలు కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఇదే సమయంలో వైయస్‌ఆర్‌సీపీ ఎంపీటీసీ మల్లికార్జున్‌ను టీడీపీ వర్గీయులు కిడ్నాప్ చేసినట్లు పార్టీ నేతలు ఆరోపించారు. మరోవైపు, మరో ఎంపీటీసీని పోలీసులు నిర్బంధించడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. అధికార పార్టీకి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని వైయస్‌ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద టీడీపీ ఎమ్మెల్యే వర్గీయులు వీరంగం సృష్టించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాల్సిన సమయంలో అధికార పార్టీ నేతల బెదిరింపులు, దాడులు ప్రజాస్వామ్యానికి మచ్చగా మారాయని వైయస్‌ఆర్‌సీపీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనపై వెంటనే స్వతంత్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైయస్‌ఆర్‌సీపీ డిమాండ్ చేసింది. ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడాల్సిన ప్రభుత్వమే దానిని ఖూనీ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# చంద్రబాబు రైతు ద్రోహి

(లక్ష్యం న్యూస్)
చంద్రబాబు రైతు ద్రోహివైయస్ఆర్ జిల్లా: ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు ద్రోహి అంటూ వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. చంద్రబాబు ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను కాలరాస్తూ, రాయలసీమతో పాటు నెల్లూరు ప్రాంత రైతుల గొంతు కోసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ, నెల్లూరు రైతులపై జరిగిన ఈ అన్యాయాన్ని దాచిపెట్టేందుకు తప్పుడు కారణాలతో వార్తలు ప్రచురిస్తున్న ఆంధ్రజోతి పత్రిక కథనాలను ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆ పత్రిక ప్రతులను దహనం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సహించబోమని, రైతుల హక్కుల కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.2019 నుంచి 2024 వరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రూ. 3,850 కోట్ల వ్యయంతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తీసుకెళ్లిందని రాచమల్లు గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా సీమ రైతులకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించాలన్నదే లక్ష్యమని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కీలక పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిందని మండిపడ్డారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభ్యర్థన మేరకే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం నిలిపివేసిందని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆక్షేపించారు. ఈ అంశంపై రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను ఆధారంగా తీసుకొని, నిజానిజాలు తేల్చేందుకు కమిటీ వేసి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.



# రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేతకు వ్యతిరేకంగా వైయస్ఆర్‌సీపీ నిరసన



తిరుపతి: జనవరి 5: (లక్ష్యం న్యూస్)
రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఎదుట వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనకు తిరుపతి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భూమన అభినయ్ రెడ్డి నాయకత్వం వహించారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నల్ల చొక్కాలు ధరించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. నిరసనలో భాగంగా "సీఎం చంద్రబాబు డౌన్ డౌన్" అంటూ భూమన అభినయ్ రెడ్డి, తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష, సుబ్రమణ్యం రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. రాయలసీమకు జీవనాధారమైన ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడం ద్వారా రైతులు, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు. రాయలసీమ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించిన వైయస్ఆర్‌సీపీ నేతలు, తక్షణమే రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ఆర్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని గురుశిష్యులు కలిసి నాశనం చేశారు



వైయస్ఆర్ జిల్లా: జనవరి 5: (లక్ష్యం న్యూస్)
రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని గురుశిష్యులు చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కలిసి నాశనం చేశారని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా విమర్శించారు. రాయలసీమ ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టిన ఈ చర్య సీమకు చేసిన ఘోర ద్రోహంగా ఆయన అభివర్ణించారు.తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని అంజాద్ బాషా అన్నారు. సోమవారం అంజాద్‌బాషా కడపలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు ఆపేశారన్న విషయం ఇప్పుడు స్పష్టమైందని చెప్పారు. రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో, శ్రీశైలం నుంచి 800 అడుగుల లోతులో ఉన్న నీటిని కూడా రాయలసీమ ప్రాజెక్టులకు తరలించాలన్న దూరదృష్టి నాటి సీఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డిదని గుర్తు చేశారు. వైయస్ జగన్ బృహత్తర ప్రణాళికతో ముందుకు వెళ్తే ఆయనకు మంచి పేరు వస్తుందన్న అసూయతోనే ఆ పథకాన్ని పక్కన పెట్టారని ధ్వజమెత్తారు. కేవలం రూ.3,300 కోట్లు ఖర్చు చేస్తే వరదల సమయంలో రోజుకు 3 టీఎంసీల నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉన్న ప్రాజెక్టును కావాలని నిలిపివేశారని విమర్శించారు. ఉన్న ప్రాజెక్టును వదిలేసి రూ.80 వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు కడతానని చంద్రబాబు గొప్పలు చెప్పడం హాస్యాస్పదమని అంజాద్ బాషా వ్యాఖ్యానించారు. పక్కనే ఉన్న కృష్ణా జలాలను రాయలసీమకు ఇవ్వలేని వ్యక్తి, గోదావరి జలాలను ఇస్తాననడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. ఈ చర్యలతో చంద్రబాబు మరోసారి తాను రాయలసీమ ద్రోహినని నిరూపించుకున్నారని అంజాద్ బాషా దుయ్యబట్టారు. రాయలసీమ ప్రజల హక్కుల కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# చంద్రబాబు రాయలసీమ ద్రోహి



అనంతపురం జనవరి 5: (లక్ష్యం న్యూస్)
రాయలసీమ ఎత్తిపోతల పథకాలను పూర్తిగా నిలిపివేసి ప్రాంతానికి తీవ్ర ద్రోహం చేసిన చంద్రబాబు నాయుడును మంత్రులు "అపర భగీరథుడు" అంటూ కీర్తించడం ప్రజలను మోసం చేయడమేనని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ విమర్శించారు. రెండుసార్లు శంకుస్థాపన చేసి హంద్రీనీవా ప్రాజెక్టు సామర్థ్యాన్ని 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు తగ్గించిన వ్యక్తిని ఎలా గొప్పవాడిగా చెప్పగలరని ప్రశ్నించారు. ఒకప్పుడు హంద్రీనీవానే సాధ్యం కాదని హేళన చేసిన వ్యక్తి చంద్రబాబేనని గుర్తుచేశారు. సోమవారం అనంతపురంలో ఆయన మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు ఎప్పుడూ ముఖ్యమంత్రి అయినా రాయలసీమకు నష్టమే జరిగిందని, సాగునీటి ప్రాజెక్టులపై ఆయనకు కనీస ఆసక్తి కూడా లేదని శైలజానాథ్ ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే వైయస్ జగన్‌మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందన్న భయంతోనే తెలంగాణలో తన అనుకూల వర్గాలతో కేసులు వేయించి ప్రాజెక్టును అడ్డుకున్నారని అన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ముందు కూడా బలహీన వాదనలు వినిపించి ప్రాజెక్టును నిలిపివేయాలనే కుట్ర చేశారని తెలిపారు.పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు వల్ల ఏపీకి నష్టం జరుగుతుందని నాటి సీఎం వైయస్ జగన్ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా, ఆ ప్రాజెక్టును ఆపాలని తీర్పు వచ్చిందని, భారీ పెనాల్టీ కూడా విధించబడిందని చెప్పారు. అయినా ఆ ప్రాజెక్టు కొనసాగుతున్నా చంద్రబాబు అభ్యంతరం చెప్పకపోవడం వెనుక రహస్య ఒప్పందమేనని అనుమానం వ్యక్తం చేశారు. రాయలసీమ ఎత్తిపోతలకు కేవలం పర్యావరణ అనుమతులు తీసుకోవాలని మాత్రమే ట్రిబ్యునల్ చెప్పినా, చంద్రబాబు పూర్తిగా ఆపేశారని విమర్శించారు.రాయలసీమ నుంచి హైకోర్టు, ఎయిమ్స్, లా యూనివర్సిటీ, గ్రామీణ బ్యాంకును అమరావతికి తరలించి, ఉక్కు పరిశ్రమను అడ్డుకున్న వ్యక్తి చంద్రబాబేనని శైలజానాథ్ మండిపడ్డారు. గాలేరునగరి నుంచి హంద్రీనీవా లింక్ పూర్తి చేస్తే అనంతపురం జిల్లాకు నీటి సమస్యలు తీరతాయని తెలిసినా పెండింగ్ పనులు కూడా పూర్తి చేయడం లేదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు రూ.500 కోట్లతో పూర్తవుతుందన్నా 19 నెలలుగా పనులు చేయకపోవడం జగన్‌కు పేరు వస్తుందన్న భయమే కారణమన్నారు.దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంట్ ఇచ్చినందువల్లే రైతులు ఇప్పటికీ వ్యవసాయం చేస్తున్నారని, ఆ నిర్ణయాన్ని అప్పట్లో వ్యతిరేకించిన చంద్రబాబు నేడు రైతు పక్షపాతి అని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. రాయలసీమలో జలకళ కనిపిస్తోందంటే అది వైయస్ఆర్ ఆలోచనల ఫలితమని, వాటిని వైయస్ జగన్ తన పాలనలో కొనసాగించారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉమ్మడి అనంతపురం జిల్లాకు చేసిన ఒక్క మంచి పని అయినా చూపించాలని సాకె శైలజానాథ్ సవాల్ విసిరారు.

# రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అడ్డుకోవడం ద్రోహం



వైయస్ఆర్ జిల్లా :జనవరి 5: (లక్ష్యం న్యూస్)
రాయలసీమ రైతుల త్రాగునీటి, సాగునీటి అవసరాలను తీర్చేందుకు నాటి సీఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును చంద్రబాబు కావాలని అడ్డుకోవడం రైతులకు చేసిన ఘోరమైన ద్రోహమని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఇవాళ పోరుమామిళ్లలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ రైతుల సంక్షేమం మరియు రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణ కోసమే నాటి సీఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రారంభించిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును కావాలని అడ్డుకుని నిలిపివేయడం చంద్రబాబు నాయుడు చేసిన ఘోరమైన రైతాంగ ద్రోహమని తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి రాజకీయ స్వార్థంతో ఈ ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రాయలసీమ రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయని, ఈ పథకం అమలులో ఉంటే గాలేరునగరి, తెలుగు గంగ, కేసీ కెనాల్‌ల ద్వారా రాయలసీమకు స్థిరమైన సాగునీరు అందేదని పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని డీసీ గోవిందరెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చేతులు కలిపి రహస్య ఒప్పందాలు చేసుకుని రాష్ట్రానికి, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం చేశారని, ఇది కరువు నేలపై రాసిన మరణశాసనంతో సమానమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి స్వార్థ రాజకీయాల కోసం సొంత రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడం దేశ చరిత్రలోనే అరుదైన దుర్మార్గ చర్యగా అభివర్ణించారు.చంద్రబాబు పాలన వల్లే రాష్ట్రం అల్మట్టి రూపంలో శాపాన్ని ఎదుర్కొందని, అలాగే కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును కమీషన్ల కోసం తన చేతుల్లోకి తీసుకుని ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టిన చరిత్ర కూడా ఆయనదేనని డీసీ గోవిందరెడ్డి గుర్తు చేశారు. శ్రీశైలం నుంచి రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు పూర్తి స్థాయిలో నీరు అందాలంటే డ్యాం నీటిమట్టం 875 అడుగులు ఉండాలని, కనీసం 840 అడుగులుంటేనే హంద్రీనీవాకు నీరు చేరుతుందని వివరించారు.అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం 800 అడుగుల నుంచే నీటిని ఎత్తిపోసేందుకు పలు ప్రాజెక్టులు చేపట్టి, డ్యాం నిండకుండానే విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని ఖాళీ చేస్తుండటంతో రాయలసీమకు తాగునీరు, సాగునీటి కొరత తీవ్రంగా మారిందని అన్నారు. ఈ పరిస్థితిని ముందుగానే అంచనా వేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రయోజనాలు, రాయలసీమ హక్కులను కాపాడేందుకు రూ.3,600 కోట్లతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభించి, శ్రీశైలంలో 800 అడుగుల నుంచే రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించేలా పనులు వేగంగా చేపట్టారని తెలిపారు.ఈ పథకం పూర్తయితే గాలేరునగరి, తెలుగు గంగ, కేసీ కెనాల్‌ల ద్వారా రాయలసీమ రైతులకు స్థిరమైన సాగునీరు అందడంతో పాటు ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడేదని చెప్పారు. అయితే జగన్ గారికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతోనే చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడే కేసులు వేయించి పనులు అడ్డుకున్నారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టును పూర్తిగా నిలిపివేయడం తీరని ద్రోహమని మండిపడ్డారు.ఇప్పటికే వేల కోట్ల రూపాయల పనులు పూర్తై, వందల కోట్ల బిల్లులు చెల్లించినప్పటికీ ప్రాజెక్టును ఆపడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని, దీనిని తెలంగాణ శాసనసభ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వెల్లడించడం ద్వారా నిజం బయటపడిందన్నారు. రాయలసీమ రైతులకు మేలు చేయలేని చంద్రబాబు, వారి హక్కులను తెలంగాణకు తాకట్టు పెట్టి రాజకీయ స్వార్థానికి పనిచేశారని, ఈ రైతాంగ ద్రోహాన్ని రాయలసీమ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి స్పష్టం చేశారు.

# సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన నగర కమిషనర్



**గుంటూరు జనవరి 5 (లక్ష్యం న్యూస్)**
నగర శివారులో ప్రపంచ మూడవ తెలుగు మహాసభల ముగింపు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరయ్యారు నగర మహాసభల దగ్గర సీఎం చంద్రబాబుకు ,నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఘన స్వాగతం పలికారు. వేదిక వద్దకు తోడుకొని వెళ్లారు .నగరంలో గత మూడు రోజులుగా జరుగుతున్న తెలుగు మహాసభల కు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి విజయవంతంగా పూర్తి అయ్యేలా కృషి చేశామని సీఎం చంద్రబాబుకు వివరించారు .తెలుగు మహాసభకు విచ్చేసినఇతర అతిధులకు సైతం సాదర ఆహ్వానంతో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.నగర కమిషనర్ స్వాగతానికి, వివరణను ఆలకించి సీఎం చంద్రబాబు ఆయనను, అభినందించారు.ఈ సందర్భంగా నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మహాసభల ఏర్పాట్లకు తీసుకున్న చర్యలనుకూడా వివరించారు. అన్ని మౌలిక సదుపాయాలను మహాసభల వద్ద కల్పించినట్లు వివరించారు.

# రాజా రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చరణ్ తేజ బృందం







**చిలకలూరిపేట, జనవరి -05 (లక్ష్యం న్యూస్ ):-**
జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ పుట్టిన రోజును పురస్కరించుకు ని నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ మరియు వారి బృందం రాజా రమేష్ కు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తోట రాజా రమేష్ అందిస్తున్న నాయకత్వం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిష్టించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీం చరణ్ తేజ సభ్యులు మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ కు కరణం పరామర్శ





**చీరాల జనవరి 5 లక్ష్యం న్యూస్**
ప్రమాదంలో గాయపడిన మాజీ కౌన్సిలర్, ప్రముఖ వైయస్సార్సీపి నేత బోయన రాఘవను వారి ఇంటి వద్దకు వెళ్లి చీరాల వైఎస్సార్ సీపీ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు పరామర్శించారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గాయం నుండి త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ముందుగా ప్రమాదం జరిగిన తీరు అందుతున్న చికిత్స విధానం తదితర అంశాలను గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట నాయకులు మరియు తదితరులు ఉన్నారు. అంతకుముందు కరణం వెంకటేష్ బాబుని క్యాంపు కార్యాలయంలో చీరాలకు చెందిన అనేకమంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులు డి.జే.యం.డి ప్రసాద్ ఆధ్వర్యంలో డీపీఆర్'టియు నూతనసంవత్సర క్యాలెండర్, గోడపత్రిక, డైరీల ఆవిష్కరణ.....!



**ఎన్టీఆర్ జిల్లా (లక్ష్యం ప్రతినిధి)**
ఏ కొండూరు మండలం డిపి ఆర్ 'టియు ప్రతి సంవత్సరం నూతన క్యాలెండర్, గోడ పత్రిక ,డైరీల ఆవిష్కరణలో భాగంగా ప్రధానోపాధ్యాయులు డి.జె. యం.డి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు.... ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి రవికృష్ణకుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.గిరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బి.సురేష్ బాబు సంఘనాయకులు మోహనరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు..

# క్రిక్కిరిసిన కలెక్టరేట్ గ్రీవెన్స్





**గుంటూరు జనవరి 5 (లక్ష్యం న్యూస్)**
సోమవారం జిల్లా కలెక్టరేట్లో గ్రీవెన్స్ డే కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుండి బాధితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ వాస్తవ, డిఆర్ఓ ఖాజావలి తదితరులు ప్రజా అర్జీలను స్వీకరించారు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిష్కార చర్యలకు భరోసా ఇచ్చారు. అలాగే రెవెన్యూ క్లినిక్స్ లో భూ సంబంధమైన సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ఫిర్యాదు కౌంటర్లలో ఫిర్యాదులు వెల్లి వెత్తాయి. భూములకు సంబంధించిన రెవెన్యూ విషయాలు, సమస్యలను స్థానిక తహసీల్దారులకు బాధితులు నివేదించారు. తమ తమ సమస్యలను విన్నవించారు. న్యాయం చేయాలని అభ్యర్థించారు. పెదవడ్లపూడి గ్రామానికి చెందిన రైతులు తమ సమస్యలను విన్నవించారు. గ్రామంలోని తమ సుమారు 70 ఎకరాల భూమిని 22 ఏ నుండి తొలగించాలని, రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని కల్పించాలని కోరుకున్నారు. గత ఏడు, ఎనిమిదేళ్లగా రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు అని వాపోయారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఉపేక్షిస్తే మూకుమ్మడి ఆత్మహత్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ అధ్యక్షులు కడప సలావుద్దీన్ ,అబ్దుల్ కలాం తదితరులు పెద్ద సంఖ్యలో కలెక్టరేట్కు తరలివచ్చారు. మంగళగిరి వద్ద సుమారు వేలకోట్ల రూపాయల దరజేసే అంజుమన్ భూమిని ప్రైవేట్ సంస్థలకు ,ముఖ్యంగా ఐటీ సంస్థలకు కట్టబెట్టి ముస్లిం మతానికి ,సమాజానికి తీరని అన్యాయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైందన్నారు. ఇదే విషయమై తాము రాష్ట్ర మంత్రి లోకేష్ కు, మంగళగిరి కార్పొరేషన్ అధికారులకు, జిల్లా ఉన్నతాధికారులకు ఇప్పటికే విన్నవించామన్నారు .అయితే ఎటువంటి చర్యలు తీసుకోలేదని, ఈప్పటికైనా కమిటీ వేసి వక్ఫ్ భూమిని కాపాడాలని సలావుద్దీన్, కలాం డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కూడా వక్ఫ్ భూములు కార్పొరేట్ పరం చేస్తుంటే సైలెంట్ గా ఉన్నారని.ఇప్పటికైనా ఆయన పెదవి విప్పి ముస్లింల అంజుమన్ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. ఉపేక్షిస్తే ముస్లిం సమాజంలో ఆయన చరిత్రహీనుడు అవుతారని సలావుద్దీన్, అబ్దుల్ కలాం హెచ్చరించారు. అలాగే గుంటూరు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ డ్వాక్రా, అంగన్వాడి సాధికారిక సంస్థ ప్రధాన కార్యదర్శి లాం నవమి, జిల్లా కలెక్టరేట్లో ఉన్నతాధికారులకు, స్థానిక మహిళలతో కలిసి వినతిపత్రం అందించారు. క్రిస్మస్ రోజున ,జనవరి ఫస్ట్ రోజున తాము, ఎమ్మెల్యే మాధవి ఫోటో ఫ్లెక్సీలతో శుభాకాంక్షలు తెలుపుతూ మార్కెట్ నుండి కలెక్టరేట్ వరకు డివైడర్ల మధ్యలోఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్న మన్నారు. అయితే రెండు గంటల్లోనే కార్పొరేషన్ సిబ్బందినిర్ధాక్షణ్ణీయంగా తొలగించ రఅన్నారు. ఇదేమని సిబ్బందిని ప్రశ్నిస్తే కమిషనర్ తొలగించ మన్నారని చెప్పారన్నారు. నగరం మొత్తం మీద, 23వ డివిజన్లో మాత్రమే ఎందుకు ఫ్లెక్సీలు తొలగిస్తున్నారో కమిషనర్ చెప్పాలని నవమి డిమాండ్ చేశారు. ఫ్లెక్సీల తొలగింపుతో తనకు లక్ష రూపాయలు వరకు నష్టం వచ్చిందని చెప్పారు. కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని నవమి డిమాండ్ చేశారు. అలాగే వివిధ సమస్యలపై పెద్ద ఎత్తున బాధితులు గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులు అందించారు. బొంగరాల బీడు కార్మిక శాఖ స్థలంలో నివసిస్తున్న 25 యానాది కుటుంబాలను ఈప్పటికప్పుడే తొలగిస్తున్నారని, ప్రత్యామ్నాయ అవకాశం చూపించి, తొలగించాలని బీసీ సంఘం నాయకుడు జూపూడి శ్రీనివాసరావు, భీమ్సేన నేత నీలాంబరం కోరారు.రాష్ట్రంలో రైతాంగ సమస్యలను యుద్ధప్రాతిపాతికిన పరిష్కరించి పంట కోల్పోయిన నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర అధ్యక్షులు సదానంద రెడ్డి డిమాండ్ చేశారు. ఆమెరకు గ్రీవెన్స్ డే లో అధికారులకు వినతిపత్రం అందించారు.

# జగన్ అవినీతితో పతనమైన విద్యుత్ రంగానికి చంద్రబాబు ఊపిరిపోశారు :- ప్రత్తిపాటి

- ◆రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా జగన్ ప్రజలపై మోపిన ట్రూ అప్ భారాన్ని చంద్రబాబు ట్రూ డౌన్ గా మార్చారు.
- ◆ప్రజల కిచ్చిన మాటప్రకారం 18 నెలల్లో పైసా భారం మోపకుండా గత పాలకులు వేసిన భారాన్ని కొంత తగ్గించారు.
- ◆యూనిట్ పై 13 పైసల తగ్గింపుతో, ప్రజలకు రూ.4,498 కోట్ల భారం నుంచి ఉపశమనం కల్పించారు.
- ◆వైసీపీ హయాంలో యూనిట్ విద్యుత్ రూ.5.19కి కొనుగోలు చేస్తే కూటమిప్రభుత్వం రూ.4.70 పైసలే వెచ్చిస్తోంది.
- ◆జగన్ కమీషన్ల కక్కుర్తితో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ.1.29 లక్షలకోట్ల అప్పులభారం పడింది



**చిలకలూరిపేట, జనవరి - 05 (లక్ష్యం న్యూస్ ):-**
జగన్ అవినీతితో చీకట్ల పాలైన రాష్ట్ర విద్యుత్ రంగాన్ని చంద్రబాబు కేవలం 18 నెలల్లోనే గాడిన పెట్టారు. వైసీపీప్రభుత్వ అవినీతిగాలికోసి పతనావస్థకు చేరిన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు చంద్రబాబు అందించిన చికిత్సే ఊపిరిపోసింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిననాడు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పూర్తిగా తగ్గిస్తానని వాగ్దానం చేసిన జగన్ ఐదేళ్లలో ఏకంగా 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32వేలకోట్ల భారం మోపాడు. రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ సంస్థల పనితీరును నీరుగార్చాడు, కమీషన్ల కక్కుర్తితో విద్యుత్ కొనుగోళ్లు, నిర్వహణలో అర్హత లేని సంస్థలకు కాంట్రాక్టులు అప్పగించాడు. జెన్ కో వంటి ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ పరం చేసే ప్రయత్న చేశాడు. మూర్ఖపు నిర్ణయాలతో, సొంత ఆదాయమే లక్ష్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థపై రూ.1.29 లక్షలకోట్ల అప్పులభారం వేశాడు. కరోనా కాలంలోనూ పేద, మధ్యతరగతి వర్గాలపై విద్యుత్ ఛార్జీల భారం మోపాడు.వాడకం తగ్గినా ఫిక్స్ డ్ ఛార్జీలు, స్లాబ్ ల మార్పు పేరుతో దోచుకున్నాడు.

### రూ.4,498 కోట్ల ఛార్జీల భారాన్ని తగ్గించాలన్న చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం

కూటమిప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపడుతూనే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. విద్యుత్ ఛార్జీలు పైసా కూడా పెంచబోమన్న మాటకు కట్టుబడటంతో పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ను ప్రజలకు, పారిశ్రామిక అవసరాలకు అందిస్తున్నారు. ప్రజలికిచ్చిన మాటకు కట్టుబడిన చంద్రబాబు వైసీపీ ప్రభుత్వం వారిపై మోపిన రూ.4,498కోట్ల ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ప్రకటించడం ద్వారా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

### ఆక్వా రైతులకు రాయితీలు సోలార్ విద్యుత్ ప్రోత్సాహకాల్లో భాగంగా ఎస్సీ,ఎస్టీలు, బీసీలకు సబ్సిడీలు

1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటినుంచి ప్రజలపై ట్రూ అప్ ఛార్జీలు తప్ప ట్రూ డౌన్ లు లేవు. కానీ నేడు చంద్రబాబు తొలిసారి ప్రజలకు ట్రూ డౌన్ ను పరిచయం చేశారు. నవంబర్ నుంచి వినియోగించే విద్యుత్ ఛార్జీల్లో యూనిట్ కు 13 పైసలు తగ్గిస్తూ ట్రూ డౌన్ ను రాష్ట్రప్రజలకు సంక్రాంతి కానుకగా అమల్లోకి తీసుకొచ్చారు. అదే విధంగా పారిశ్రామిక, వ్యవసాయరంగానికి విద్యుత్ రాయితీలు అందించారు. జగన్ ప్రభుత్వం ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.3.50పైసలకు అందిస్తే, కూటమిప్రభుత్వం దానిలో రూ.1.50పైసలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. యూనిట్ రూ.2లకే ఆక్వారైతులకు అందిస్తోంది. జగన్ కమీషన్ల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా యూనిట్ విద్యుత్ ను రూ.5.19 పైసలకు కొనుగోలు చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడ్డాక యూనిట్ రూ.4.70పై.ల కొనుగోలుకు చేస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా అధికంగా రెన్యుబుల్ఎనర్జీ ఉత్పత్తికి ప్రాధాన్యమిస్తూనే, సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తిని కూటమిప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. సోలార్ పవర్ ను ప్రోత్సహించే క్రమంలో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తోంది. బీసీలకు కేంద్రమిచ్చే సబ్సిడీకి అదనంగా రూ.20 వేలు చెల్లిస్తోంది అని ప్రత్తిపాటి తెలిపారు.

# చీరాలలో సినిమా షూటింగ్ సందడి...








**చీరాల జనవరి 5లక్ష్యం న్యూస్**
సినిమా షూటింగులకు ఆలవాలమైన చీరాల బీచ్ లో మరోసారి సినీ సందడి చోటు చేసుకుంది. దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ముఖ్య అతిథిగా హాజరవ్వడంతో చీరాల సముద్ర తీర ప్రాంతం కోలాహలంగా మారింది. వివరాల్లోకి వెళితే సోమవారం చీరాల బీచ్ లో కన్నడ సినిమా షూటింగ్ జరుగుతుండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సదరు సినిమాకి మన ఆంధ్రకు చెందిన అంబటి మధుమోహన్ కృష్ణ నిర్మాతగా ఉండటం, అదే నిర్మాత స్థానిక ఎమ్మెల్యే కు సన్నిహితుడు కావడంతో కన్నడ భాష సినిమా రోలెక్స్ షూటింగ్ కు నూతన సొబగులు చేకూరాయి. ఇక ఈ సినిమాను ఐదు భాషలలో నిర్మిస్తున్నట్టు నిర్మాత తెలిపారు. కాగా సినిమాకు క్లాప్ కొట్టి కెమెరా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య యూనిట్ ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి షూటింగులు జరగటం ఎంతో ఆనందదాయకం అభినందనీయం అన్నారు. ఈ సినిమాకు హీరోగా కోమల్ కుమార్, హీరోయిన్ గా సోనాలి మోంటెరో, దర్శకులుగా సి శ్రీనివాసులు పనిచేస్తున్నట్లుగా నిర్మాత పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటుగా తెలుగుదేశం పార్టీ నాయకులు చిత్ర యూనిట్, సినిమాటోగ్రఫీ రాకేష్ సి తిలక్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ మురళీ కృష్ణలు పాల్గొన్నారు.

# 2026 నూతన సంవత్సరం సందర్భంగా సమైక్య ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశం




**యన్టీఆర్ జిల్లా( లక్ష్యం ప్రతినిధి)**
తిరువూరు బోసుబొమ్మ సెంటర్లోని సమైక్య ప్రెస్ క్లబ్ కార్యాలయంలో 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విలేకర్ల సమావేశం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మద్దిబోయిన నరేష్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో క్లబ్ సభ్యులందరూ సమిష్టిగా కృషి చేసి సమైక్య ప్రెస్ క్లబ్ను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పని చేయాలనీ, ఎలాంటి సమస్యలు ఎదురైనా క్లబ్ కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగాలన్నారు.ఒకరిని ఒకరు గౌరవించుకుంటూ, ఎవరూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యులు తీర్మానించారు.క్లబ్ ఉపాధ్యక్షులు సిరికొండ నాగేశ్వరరావు (అభి) మాట్లాడుతూ, క్లబ్ నియమాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ వసూళ్లకు పాల్పడే వ్యక్తుల సభ్యత్వాన్ని రద్దు చేస్తామని హెచ్చరించారు.
ఈ సమావేశంలో అధ్యక్షులు మద్దిబోయిన నరేష్, ఉపాధ్యక్షులు సిరికొండ నాగేశ్వరరావు (అభి), సెక్రటరీ మడిపల్లి రాంబాబు, గుగులోతు అశోక్, జరపాల ప్రకాష్, కోలా సునీల్, మల్లాది ప్రశాంత్, వేల్పుల మాధవరావు, మర్సకట్ల దిలీప్, రాయపూడి నాగముత్యం, తాటికొండ సత్యనారాయణ, షేక్ అహ్మద్, మర్సకట్ల కృష్ణవేణి, సిరికొండ వరలక్ష్మి, మారపోగు రవి తదితరులు పాల్గొన్నారు.

# 125 రోజుల గ్రామీణ ఉపాధికి మెరుగైన హామీ గ్రామసభ





**కొల్లిపర జనవరి 05 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని అత్తోట గ్రామంలో పంచాయతీ సెక్రటరీ గారైన అడపాల నాగేశ్వరావు మరియు మండల ఎండిఓ గారైన భార్గవ్ ఆధ్వర్యంలో పనికి ఆహార పథకం 100 రోజుల కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం 125 రోజులకు పెంపుదల చేసిన సందర్భంగా ప్రజలకు తెలియజేయడానికి మరియు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు చర్చించడానికి ఏర్పాటుచేసిన అత్తోట గ్రామ పంచాయతీ ఆఫీస్ నందు నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ , వైయస్ఆర్సీపీ నాయకులు, శ్రీదేశ బోయిన నాగ పున్నయ్య ,కూటమి ప్రభుత్వ నాయకులు తెలుగుదేశం గ్రామపార్టీ అధ్యక్షులు శ్రీ దాసరి నరసయ్య , కొల్లిపర మండల జనసేన పార్టీ అధ్యక్షులు, అత్తోట గ్రామ జనసేన పార్టీ సీనియర్ లీడర్



అయిన శ్రీ ఎర్రువెంకయ్య నాయుడు , అత్తోట గ్రామ ఉపసర్పంచ్ మరియు జనసేన పార్టీ సీనియర్ లీడర్ అయిన



దివ్వేల ఏడుకొండలు, మరియు పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష తెలుగుకుమరణ శాసనం రానివ్వవద్దు





- **మమకారాన్ని పెంచుకోండి**
- **ఆంగ్లంపై ప్రావీణ్యం పెంచుకోండి**
- **ప్రపంచ తెలుగు మహాసభ లోముఖ్యమంత్రి చంద్రబాబు ,,కేంద్రమంత్రిపెమ్మసాని**

**గుంటూరు జనవరి 5 (లక్ష్యం న్యూస్)**

మధురమైన మాతృభాష తెలుగు పై మమకారాన్ని, ప్రేమనుప్రపంచంలోని, దేశం లోని ,తెలుగు రాష్ట్రాల్లోనితెలుగు వారంతా పెంపొందించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం గుంటూరు శవార్లోని శ్రీ పుట్టపర్తి సాయిబాబా ఆధ్యాత్మిక ప్రాంగణంలో జరుగుతున్న మూడవ ప్రపంచ తెలుగుమహా సభల ముగింపు కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

తెలుగు భాష అభివృద్ధికి పురోభివృద్ధికి 10 కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించడం జరిగిందని అన్నారు. సినిమా ఈవెంట్లకు వచ్చినట్టుగా 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు పెద్ద ఎత్తున జనం రావడం సంతోషగాయకమన్నారు. మాతృభాషకు ఇచ్చే గౌరవ వందనమే ప్రపంచ తెలుగు మహాసభలుఅన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ పేరుతో వేదిక ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందిఅన్నారు. వందలాది భాషలు ఉన్నా... కేవలం ఆరు భాషలకు ప్రాచీన హోదా లభించిందన్నారు. అందులో తెలుగు ఉండడం గర్వకారణమన్నారు.ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారన్నారు.

ఈ సమావేశానికి కూడా 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం హర్షించదగ్గ పరిణామన్నారు.కవిత్రయం నుంచి అష్టదిగ్గజాల వరకు, గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరధి వరకు ఎందరో మహానుభావులు తెలుగు భాష కోసం పని చేశారన్నారు. తెలుగుసాంస్కృతిక వైభవం చాటారన్నారు.తెలుగు తీయదనాన్ని తెలిపేవేమన, సుమతీ, భాస్కర పద్యాలు మరిచిపోలేమన్నారు.పిల్లలకు తెలుగు భాష పట్ల మమకారం పెంచేలా చేయాలన్నారు. తెలుగు భాష ఎక్కడికీ పోదనీ, శాశ్వతంగా ఉంటుందనీ అన్నారు.

అన్నమయ్య, వెంగమాంబ , మొల్ల వంటి వారు భక్తి మార్గంలోనూ తెలుగుకు వెలుగు తెచ్చారన్నారు.విశ్వనాథ సత్యనారాయణ, సినారె, రావూరి భరద్వాజ వంటివారికి జ్ఞానపీఠ అవార్డులు వచ్చాన్నారు.

తెలుగును గ్రాంధిక భాష నుంచి వ్యవహారిక భాషకు తెచ్చేందుకు గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని ఎన్నటికీ మరువలేమన్నారు.నేను తెలుగువాడిని. నాది తెలుగుదేశం అని చాటిచెప్పిన ఎకైక నాయకుడు నందమూరి తారక రామారావుఅని గుర్తు చేశారు.తెలుగు వారిని మద్రాసీలని పిలిచే రోజుల్లో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానాయకుడు ఎన్టీఆర్అన్నారు. తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని పోరాడి మరణించిన అమరజీవి పొట్టిశ్రీరాములను మరువలేమన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేందుకు పదవిని త్యాగం చేసిన బూర్గుల కృష్ణారావు ఎప్పుడూతెలుగు ప్రజల హృదయాల్లో గుర్తుంటారన్నారు. ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాషకు కృషి చేసిన రామోజీరావును తెలుగు జాతి మరువదన్నారు.

- తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడుకోవాలంటే భాషనుపరిరక్షించుకోవాలన్నారు.
- దేశంలో ఆర్థిక సంస్కరణలు తెచ్చిన పీవీ నరసింహారావు మనతెలుగు భాష ఔన్నత్యాన్ని, దేశానికి, ప్రపంచాన్ని చాటారని సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రిపేమ్మసాని చంద్రశేఖర్గుర్తు చేశారు. అనంతరం తపాలా కవర్ను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి అశోక గజపతిరాజు, అసెంబ్లీ స్పీకర్చింతకాయల అయ్యన్నపాత్రడు,ప్రపంచ తెలుగు భాష పండితులు, దేశ, రాష్ట్ర మంత్రులు ,ప్రజాప్రతినిధులు జిల్లా పాలన యంత్రాంగం, నగరపాలనా యంత్రంగం పాల్గొంది.

# కీటక జనత వ్యాధులను నివారిద్దాం

## ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఈరుగులఅన్నపూర్ణ





**తెనాలి జనవరి 05 (లక్ష్యం న్యూస్)**

పట్టణంలోని నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు తెనాలి ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలపై సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరం నాటికి సాధించాల్సిన లక్ష్యాలను చేయవలసిన విధి విధానాలను గురించి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ వివరించారు . ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులను నివారించడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమని, ఇందుకు అవగాహన కలిగించటం చాలా ముఖ్యమని తెలిపారు .ఫ్రైడే డ్రై డే గా పాటించాలని కోరారు .అనంతరం తెనాలి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేసే వార్డు హెల్త్ సెక్రటరీలకు, ఏఎన్ఎం లకు మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ కు 2026 సంవత్సరం మలేరియా రిజిస్టర్స్ ను ల్యాబ్ రిజిస్టర్ ను అందజేశారు.మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మువ్వా ఏసుబాబు మాట్లాడుతూ కీటక జనిత వ్యాధులు నివారణలో తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ప్రజలు నీటి నిలువలు లేకుండా చూసుకోవడం ద్వారా దోమల వ్యాప్తి అరికట్టవచ్చును అని తెలిపారు. డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ సేవలు వ్యాధినిరోధక టీకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని కోరారు.డాక్టర్ పరిశపోగుహనూక్ బాబు మాట్లాడుతూ అంటువ్యాధులు మరియు అంటువ్యాధులు కాని వాటిపై అవగాహన కలుగ చేశారు .కార్యక్రమంలో పద్మశాలిపేట వైద్యాధికారి డాక్టర్ దివికిషోర్ కుమార్,సుల్తానాబాద్ వైద్యాధికారి డాక్టర్ రక్షిత్, మారిస్పేట వైద్యాధికారి డాక్టర్ ఎస్ రమేష్, తెనాలి సహాయ మలేరియా అధికారి సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, సబ్ యూనిట్ అధికారి సూదశివగణేష్, ఇన్చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి, పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్ , ఆరోగ్య విస్తరణాధికారిఅందె బాలచంద్రమౌళి, ఎస్ హెచ్ఐ జి. రవికుమార్, హెల్త్ విజిటర్స్ చింతల ప్రసన్న పుష్పలత సరోజిని హెల్త్ సూపర్వైజర్స్ దీపాల శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, తిరువీధుల శివరాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్స్ ఏఎన్ఎంలు ల్యాబ్ టెక్నీషియన్లుతదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన మండలం పరిషత్ అధ్యక్షురాలను అభినందించిన - ధూళిపాళ్ళ



**పెదకాకాని, జనవరి 5. లక్ష్యం న్యూస్ :**

మండల కేంద్రమైన పెదకాకానిలో సోమవారం పెదకాకాని మండలం పరిషత్ అధ్యక్షలకు జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి నంబూరు గ్రామం ఎంపీటీసీ -4 దొడ్డక శిరీషా ఏకగ్రీవంగా ఎన్నిక అవటం జరిగింది. ఎన్నికైన ఎంపీపీని పొన్నూరు నియోజకవర్గ శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దొడ్డక శిరీషా ని అభినందించినారు. ఈ సందర్భంగా దొడ్డాక శిరీష మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. నా ఎన్నికకు సహకరించిన మండలం ఎంపీటీసీలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కూటమి పార్టీ బలోపాతం అవటానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, దర్శి భాస్కరరావు, షేక్ అజీజ్, జయరాం రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన కుత్బుల్లాపూర్ ట్రస్మా కొత్త కమిటీ

- సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక
- అభినందించిన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి




**కుత్బుల్లాపూర్ జనవరి 0 5 (లక్ష్యం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో రికగ్నైజ్డ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి తెలిపారు. ఆదివారం కుత్బుల్లాపూర్ మండలం పరిధి (పూర్ణిమ భవన్) లో ఏర్పాటు చేసిన ట్రస్మా మండల సర్వసభ్య సమావేశం ఎన్నికల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా కొలువుదీరిన కుత్బుల్లాపూర్ మండల నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జే నాగరాజ్ గౌడ్ ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎలక్షన్ కమిషనర్ గా నిర్వహించిన ఎన్నికలో నలుగురు సభ్యులు అధ్యక్ష పదవికి నామినేషన్ సమర్పించగా ప్రధాన కార్యదర్శిగా ఒకరు, ఆర్థిక కార్యదర్శిగా ఇద్దరు నామినేషన్ సమర్పించారు. దీనికి పెద్దలందరూ సమక్షంలో ఎన్నిక ఓటింగ్ కాకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం కొరకు పోటీలో నిలిచిన నలుగురు అధ్యక్షులలో ముగ్గురు గౌరవంగా పెద్దలపై ఉన్న గౌరవంతో ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించి అధ్యక్షులుగా జీ తిరుపతిరెడ్డిని , ప్రధాన కార్యదర్శిగా కె నర్సిరెడ్డిని, కోశాధికారిగా డాక్టర్ టీ పవన్ కుమార్ ల ఏకగ్రీవ ఎన్నికకు సహకరించి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికలకు సహకరించిన షబానా అఫ్రోజ్, డాక్టర్ బోసాని బాలరాజు బల్వంత్ కుమార్ లకు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా సెల్ కన్వీనర్ డాక్టర్ బోసాని బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డేనియల్ రాజ్ వనజ అశోక్, మహబూబ్నగర్ జిల్లా నుండి విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మెగా రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఈశ్వర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి అశోక్, మేడ్చల్ జిల్లా కోశాధికారి కే పరశురామ్ గౌడ్, మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు కే శ్రీనివాసచారి, సీనియర్ కరస్పాండెంట్ టీ కోటిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు మండల ప్రాథమిక సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞత అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి కే నర్సిరెడ్డి ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టీ పవన్ కుమార్ లను రాష్ట్ర , జిల్లా మండల సభ్యులు సన్మానం చేశారు.

# బిల్డింగ్ పైనుంచి పడి భవన నిర్మాణ కార్మికుడు మృతి

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పట్టణంలోని రామా టాకీస్ థియేటర్ సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న ఓ భవనం నాలుగో అంతస్తు పై నుంచి పడి భవన నిర్మాణ కార్మికుడు అడిగోప్పల శ్రీనివాసరావు (56) మృతి చెందాడు. నూతనంగా నిర్మిస్తున్న భవనంలో నాలుగు అంతస్థులో పనిచేస్తున్న శ్రీనివాసరావు ప్రమాదవశాత్తు జారి క్రిందపడటంతో తలకు తీవ్ర గాయమయ్యింది. ఈ విషయాన్ని తోటి కార్మికులు గమనించి తీవ్ర గాయాల పాలైన శ్రీనివాసరావును మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీనివాసరావు నరసరావుపేట తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. శ్రీనివాసరావుకు భార్య ఇద్దరు పిల్లలు. కుమారుడు కుమార్తె ఇద్దరికీ వివాహాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అడిగోప్పల శ్రీనివాసరావు( 56)

# నేడు జమ్మలమడకలో 'మీ భూమి మీ హక్కు'

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

ప్రభుత్వం వారు ప్రతిష్ఠాత్మకముగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమములో భాగముగా మంగళవారం మాచర్ల మండలం జమ్మలమడక గ్రామములో సచివాలయం వద్ద "మీ భూమి మీ హక్కు" ప్రభుత్వ రాజ ముద్రతో పట్టాదారు పాసు పుస్తకములు పంపిణి కార్యక్రమము జరుగుతుందని తహశీల్దార్ కిరణ్కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు కార్యక్రమమునకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిదులుగా హాజరవుతారని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా 750 పట్టాదారు పాసు పుస్తకములు పంపిణి చేయటం జరుగుతుందని, సదరు కార్యక్రమములో గ్రామస్తులు, రైతులు, గ్రామ పెద్దలు, అందరు పాల్గొన్నాలని కోరారు.

# రెవిన్యూ క్లినిక్కు 10 అర్జీలు




అర్జీని పరిశీలిస్తున్న తహశీల్దార్ కిరణ్కుమార్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పల్నాడు జిల్లా జిల్లా కలెక్టర్ నరసరావుపేట కార్యాలయము నందు సోమవారం జరిగిన రెవిన్యు క్లినిక్ కార్యక్రమములో మాచర్ల తహశీల్దార్ కిరణ్కుమార్, వీఆర్వోలు, సర్వేయర్ పాల్గొన్నారు. మాచర్ల పట్టణ, పశు వేముల, కొప్పునూరు, కొత్తపల్లి, రాయవరం గ్రామ రెవిన్యు అధికారులు మండల సర్వేయర్ సంబందిత గ్రామాలకు సంబందించి రెవిన్యు రికార్డుతో హాజరైన ఈ కార్యక్రమంలో పది అర్జీలు వచ్చాయి. వచ్చిన ఆర్జీలను సమగ్రంగా విచారించి వారం రోజుల లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను అదేశించారు. సమస్యలను క్షణముగా పరిశీలించి రెవిన్యు రికార్డును దాఖలా విచారణ జరిపి, సమస్యను పరిష్కారించేయుటకు తదుపరి చర్య తీసుకోనబడునని తహశీల్దార్ కిరణ్కుమార్ తెలియపర్చారు.

# విద్యుత్ ప్రమాదంలో బిర్యాని పాయింట్ దగ్ధం



దగ్ధమైన బిర్యానీ పాయింట్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

పట్టణ శివారులోని రాయవరం జంక్షన్ వద్ద సోమవారం తెల్లవారుజామున కరెంట్ షార్టు సర్క్యూట్తో బావార్చి బిర్యానీ పాయింట్ దగ్ధమయ్యింది. ఆదివారం రాత్రి 12గంటల సమయంలో వ్యాపారం ముగించుకొని ఇంటికెళ్లిన యజమాని బషీర్కు సోమవారం తెల్లవారుజామున బిర్యానీ పాయింట్ నుండి పొగలు వస్తున్నాయని ఫోన్ రావటంతో హుటాహుటిన బషీర్ బిర్యానీ పాయింట్ వద్దకు చేరుకొనే సరికే షాపుకు మంటలు పూర్తిగా వ్యాప్తి చెందాయి. వెంటనే ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయగా అగ్నిమాపక దళం వారు మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే షాపులోని సామాన్లు మొత్తం, పై కప్పుతో సహమొత్తం అగ్నికి ఆహుతయ్యింది. కరెంట్ షార్టు సర్క్యూట్ వలనే ప్రమాదం జరిగిందని, సుమారు 15 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు బషీర్ తెలిపారు.

# ఎంపి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**

నర్సరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని సోమవారం ఎంపీ కార్యాలయంలో టిడిపి పార్లమెంటరీ సెక్రటరీ షేక్ జానీ కలసి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంటరీ సెక్రటరీ పదవికి ప్రతిపాదించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు కొమర అనంతరాములు, నట్టు రవి, మొహిద్దిన్ మైనా, ఫక్రుద్దీన్ లు పాల్గొన్నారు.

# భారీ బైక్ ర్యాలీతో సీఎం కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మాధవి





**గుంటూరు జనవరి 5 (లక్ష్యం న్యూస్)**

గుంటూరు శివారులో జరిగే ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తోపాటు ప్రజాప్రతినిధులు ,మంత్రులు తెలుగు పండితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి ,టిడిపి నేత గళ్ళ రామచంద్రరావు',సోమవారం శ్రీనివాసరావు తోటలోని పశ్చిమ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీతో తరలి వెళ్లి ,సీఎం చంద్రబాబుకు మహాసభల వద్ద ఘన స్వాగతం పలికారు. అంతకుముందు ఉదయం పశ్చిమ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో నుండి తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో గళ్ళ మాధవి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడి నుండి బైక్ ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణమైన పుట్టపర్తి సాయిబాబా ఆధ్యాత్మిక కేంద్రం దగ్గరకి చేరుకున్నారు. అక్కడికి విచ్చేసిన సీఎం చంద్రబాబుకుమాధవి దంపతులు ఘన స్వాగతం పలికారు .ఈ సందర్భంగా మాధవి మాట్లాడారు గుంటూరు పశ్చిమ.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వాళ్ళని అభిమాన పూర్వకంగా అభినందించారు.అనంతరం మాధవి దంపతులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని ప్రకటించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుంటూరును ముఖ్యంగా పశ్చిమ నియోజకవర్గటిడిపికి కంచుకోటగా నిలుపుతామని చెప్పారు. అలాగే తెలుగు భాష ఔన్నత్యాన్ని తీయదనాన్ని, మ,క్కువను ప్రతి ఒక్కరూ గుర్తించుకునేలా మహాసభలు జరగడం హర్షదాయకమనీ మాధవి ,.రామచందర్రావు అన్నారు. తెలుగు భాష పై జరుగుతున్న మహాసభలకు సీఎం చంద్రబాబు హాజరు కావడం ,తాము స్వాగతించడం సంతోషంగా ఉందని మాధవి రామచందర్రావు ప్రకటించారు.

# కేశుపురంలో వికసిత్ భారత్ - జి రామ్ జి ప్రధాన కార్యక్రమం.




**ఇచ్ఛాపురం : జనవరి 5. లక్ష్యం న్యూస్ :**

ఇచ్ఛాపురం మండలం కేశుపురం పంచాయతీ కార్యదర్శి బి .కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ బి జి రామ్ జి ప్రధాన అంశాలు వివరణ ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా మన ఇచ్ఛాపురం మండలం మాజీ ఎంపీపీ దక్కతఢిల్లీరావు మాట్లాడుతూ , ఉపాధి వేతన దారులు పనిదినాలు 125 చేస్తున్నారని, రైతులు కు సంబంధించిన పనులు చేయడం ప్రభుత్వం ప్రతి పని చేయాలని నిర్ణయించడం జరిగింది కనుక ప్రజలు అందరు ప్రభుత్వం మంజూరు చేసిన పనులు సద్వినియోగం చేసు కోవాలి, ప్రభుత్వం యొక్క లబ్ధి పొందాలి తెలియజేశారు ఈ కార్యక్రమంలోడి కామేశ్వరరావు ఎపి ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్, పంచాయితీ సర్పంచ్ డిల్లిరావు,కార్యదర్శి కోటేశ్వరరావు, గౌతమి,చిన్నారావు, గుజ్జు భీమరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ డి. జయరాం, బి. తిరుపతి, మహిళలు, రైతులు, పాల్గొన్నారు.

# సమీక్షలు సమావేశాలు - కలెక్టర్













**బాపట్ల బ్యూరో జనవరి 5 లక్ష్యం న్యూస్**

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ సోమవారం ఆయా శాఖల అధికారులతో సమీక్షలు, సమావేశాలు నిర్వహించారు. అనంతరం పి జి ఆర్ ఎస్ లో పాల్గొని పిదప వ్యవసాయ రుణాలపై బ్యాంకర్స్ తో సమావేశం నిర్వహించారు. ఆపై రెవెన్యూ క్లినిక్ లను సందర్శించారు...ముందుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని "వికసిత్ భారత్-జి రామ్ జి" గా పేరును మార్పు చేసిన నేపథ్యంలో గ్రామ సభలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు.ద

**"వికసిత్ భారత్-జి రామ్ జి":-**

"వికసిత్ భారత్-జి రామ్ జి" పథకంపై రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చిన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. 125 రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. గ్రామసభ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికతో పథకాన్ని సమర్థంగా అమలు చేయాల్సి ఉందన్నారు. నిరుపేదలకు మెరుగైన హామీ ఇవ్వడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. ఇందు కొరకు గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు.

**పిజిఆర్ఎస్:-**

పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. అక్కడికక్కడే కలెక్టర్ వారికి పరిష్కార మార్గం చెప్పారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని క్షేత్రస్థాయిలో విచారించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు.పిజిఆర్ఎస్ లో నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీలపై సక్రమంగా ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోరాదని సూచించారు. గత నెలలో బాపట్ల జిల్లాలో 1,009 ఈ ఫైల్స్ నమోదయ్యాయన్నారు. మొత్తంగా ఇప్పటివరకు రెవిన్యూశాఖలోనే అత్యధికంగా ఈ ఫైల్స్ వచ్చాయన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ, విద్యుత్ శాఖలో డిసెంబర్ నెల మొత్తం మీద ఒకటి కూడా నమోదు కాకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. కాగా సోమవారం 166 అర్జీలు పి జి ఆర్ ఎస్ కు అందాయి.

**నైపుణ్య శిక్షణలు:-** ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పనిసరిగా ఐజిఓటీలో నైపుణ్య శిక్షణలు పొందాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగు దిద్దడానికే రాష్ట్ర ప్రభుత్వం ఐజిఓటి ద్వారా ఆన్ లైన్ శిక్షణలు ఇస్తుందన్నారు. విధుల నిర్వహణపై సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు నవీకరణ విధానంలో ప్రభుత్వం శిక్షణలిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి విధిగా శిక్షణ పొందాలన్నారు. పంచాయతీశాఖలో ఉద్యోగులు 1.28 లక్షల శిక్షణలు పొందాల్సి ఉండగా ఇంకా పెండింగ్ ఉండడంపై ఆరా తీశారు. విద్యాశాఖలోను 53 వేల శిక్షణలు జరగకపోవడంపై నిలదీశారు. ప్రజలకు సుపరిపాలన అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించకపోతే ఎలా పనిచేస్తారని నిలదీశారు.

**ఓటర్ల జాబితా:-** ఎన్నికల ఓటర్ల జాబితా తయారీలో దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో 350 దరఖాస్తులు పెండింగ్ ఉండడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల నియోజకవర్గంలో నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకున్న వారి అర్జీలను పెండింగ్ లో ఉంచడం ఏమిటని ఆరా తీశారు. త్వరగా పరిష్కరించాలని సూచించారు. యద్దనపూడి మండలంలో ఫామ్-7 కింద 45 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, కారంచేడు మండలంలో ఫామ్-8 కింద నమోదైన 248 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి ఆర్వోలు పనిచేయాలని ఆదేశించారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు జిల్లాలో పెంచాలన్నారు. ఆర్మీ ఫ్లాగ్ డే, అమరవీరుల కుటుంబాలను గుర్తించుకుని విరాళాలు సేకరణ మరింతగా పెరిగాలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

**వ్యవసాయ రుణాలు:-** వ్యవసాయ, వ్యవసాయేతర పంటలకు బ్యాంకుల నుంచి మంజూరు చేసే రుణాలు పెంచాలని జిల్లాస్థాయి కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ, వ్యవసాయేతర పంటల ఖర్చులపై అంచనాల కమిటీ జిల్లాస్థాయి సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలకు అయ్యే ఖర్చు, వాటి అంచనాల ఆధారంగా రుణాలు పెంచాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం పంట సాగు చేసే రైతులకు గతేడాదిలో ఒక ఎకరాకు రూ.46 వేల నుంచి రూ.52 వేల వరకు రుణాలు ఇస్తున్నామన్నారు. పంటల సాగుకు ఖర్చులు పెరిగినందున బ్యాంకుల నుంచి ఇస్తున్న రుణాలు చాలడం లేదని రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారన్నారు. వారి అభ్యర్థనల మేరకు జిల్లాస్థాయి కమిటీ పరిశీలించిన తదుపరి వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యకారులు, పశు పోషకులు, మేకలు, గొర్రెల పోషకులు తమ ఉపాధిని మెరుగుపరచుకోవడానికి ప్రస్తుతం ఇస్తున్న రుణాలకు 10 శాతం పెంచాలని చర్చించారు. 198 రకాలలో పంటల పెట్టుబడి రుణాలు పది శాతం పెంచాలని కమిటీ ఆమోదించిందన్నారు. బ్యాంకులు, సహకార సంఘాల సంస్థల నుంచి రుణం మంజూరు చేయడానికి పెంచాలని సూచించారు. పాడి గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ళు పెంచడం ద్వారా ఆదాయం మరింత మెరుగుపడుతుందని విషయాలపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని, రైతులకు పరోక్షంగా ఆదాయం మరింత వృద్ధి చెందుతుందన్నారు. పొగాకు పంటకు ప్రస్తుతం రూ.1.10 లక్ష రుణం ఇస్తుండగా 10 శాతం పెంపుదలతో రూ.1.20 లక్షల రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కమిటీ తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలను రాష్ట్రస్థాయి కమిటీకి ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. తద్వారా రైతులకు మరింత మేలు జరగనుందన్నారు. సమావేశంలో కమిటీ కన్వీనర్ పిడిసిసి బ్యాంకు సీఈవో ఫణి కుమార్, నాబార్డు డీఎం రవికుమార్, ఎల్డిఎం శివ కృష్ణ, వ్యవసాయ శాఖ ఇన్చార్జి జెడి అన్నపూర్ణ, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, మత్స్యశాఖ డిడి గాలి దేముడు, కమిటీలోని బ్యాంకు అధికారులు, అనుబంధశాఖల అధికారులు,

**రెవెన్యూ క్లినిక్ లు:-** రెవెన్యూ క్లినిక్ లు సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. "రెవెన్యూ క్లినిక్" కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని కలెక్టర్ ప్రకటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ శిబిరాలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్ లపై ఆర్డిఓలు ప్రతి సోమవారం ఒక్కొక్క గ్రామానికి వెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనంతరం రెవెన్యూ క్లినిక్ లలో ఏర్పాటుచేసిన నాలుగు శిబిరాలను ఆయన పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన రెవెన్యూ దస్త్రాలు, వాటి పరిష్కారం ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలోని ప్రజలంతా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, కె ఆర్ ఆర్ సి ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.మరికొన్ని కార్యక్రమాలలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, వీక్షణ సమావేశం ద్వారా ఆర్ డి ఓ లు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ పర్యవేక్షణతో పారదర్శకంగా'వీ బీజీ రామ్ జీ' అమలు..

## గ్రామీణ కూలీలకు 125 రోజుల ఉపాధి హామీ..




**యడ్లపాడు, జనవరి- 05 (లక్ష్యం న్యూస్):-**

గ్రామీణ ఉపాధి హామీ పథకం మరింత బలోపేతం కానుందని జిల్లా ఉపాధి హామీ విభాగ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఈవూరి బూసిరెడ్డి తెలిపారు. సోమవారం యడ్లపాడు గ్రామ పంచాయతీలో నిర్వ. ఈ అవకాశంతో కరువు ప్రాంతాల్లో ప్రజల వలసలు తగ్గి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాబోతోందని పేర్కొన్నారు.ఈ పథకం నాలుగు ప్రధాన అంశాలపై దృష్టి సారించిందని బూసిరెడ్డి తెలిపారు. అనంతరం ఎంపీడీవో వి. హేమలతదేవి మాట్లాడుతూ నీటి భద్రత, గ్రామీణ మౌలిక సదుపాయాలు, జీవనోపాధి అభివృద్ధి, వాతావరణ మార్పుల ప్రభావ నిరోధం. చెరువులు, కుంటలు వంటి నీటి వనరుల అభివృద్ధి, పునరుద్ధరణ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తారని చెప్పారు.దీని ద్వారా వ్యవసాయానికి అవసరమైన నీటి వసతిమెరుగుపడటంతో పాటు భూగర్భ జలాల నిల్వలుపెరుగుతాయని వివరించారు. పక్కా రోడ్లు, గ్రామాలఅనుసంధానం, అవసరమైన సేవల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఉద్ధరించ వచ్చున్నారు. పథకం అమల్లో పారదర్శకతకు డిజిటల్ హాజరు, నేరుగా వేతనాల చెల్లింపు, డాటా ఆధారిత ప్రణాళిక, కృత్రిమ మేధ ఆధారిత పర్యవేక్షణ వ్యస్థలను అమలు చేస్తారని తెలిపారు. రాష్ట్రాలు పంటల వేసే, కోసే కాలాల్లో రైతులకు కూలీల కొరత తలెత్తకుండా 60 రోజుల పాటు పనులను నిలిపివేసే అధికారాన్ని వినియోగించు కోవచ్చున్నారు. అవినీతిని అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త స్టీరింగ్ కమిటీ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందని వెల్లడించారు. గ్రామపంచా యతీల పర్యవేక్షణ అధికారాలు పెంచడంతో పాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత మానిటరింగ్ వ్యవస్థను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యడ్లపాడు సర్పంచ్ కారుచోళ హేమ, కార్యదర్శి ఎన్. బాపిరాజు, ఎంపీడీవో బి.హేమలతాదేవి, ఏపీవోడి.సుందరరావు, సచివాలయ సిబ్బంది, ఉపాధి శ్రామికులుతదితరులు పాల్గొన్నారు.

# డీటీఎఫ్ మండల కార్యవర్గాలు ఎన్నిక



**ఆముదాలవలస, జనవరి 05, లక్ష్యం న్యూస్ :**
ఆముదాలవలస మండల వనరుల కేంద్రం లో డీటీఎఫ్ ఆముదాలవలస ప్రాంతీయ సమావేశం వై. వి. ప్రసాద్ అధ్యక్షత న సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆముదాలవలస మండల డీటీఎఫ్ అధ్యక్షులు గా జి. మౌళి, ప్రధాన కార్యదర్శి గా ఎం. గణేష్ ను, బూర్జ మండల అధ్యక్షులు గా వై. రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి గా పైడి రమణ ను, L. N. పేట మండల కన్వీనర్ గా చింతాడ పార్వతీశరావు, కో -కన్వీనర్ గా జి. రమణమూర్తి ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో డీటీఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పేడాడ కృష్ణారావు, మండల కార్యవర్గ సభ్యులు మెట్ట సన్యాసి భట్లు, సనపల రమణమూర్తి, పైడి కూర్మారావ్, కె. దామోదర్రావు, నూక హిమవంతరావు, హెచ్. శ్రీనివాసరావు,ఎస్. రంగనాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

# టెక్కలి వాసికి ప్రపంచ తెలుగు మహాసభ పురస్కారం



**టెక్కలి జనవరి 5 లక్ష్యం న్యూస్ :**
ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ప్రముఖ గజల్ కళాకారుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన అమరావతి–గుంటూరులో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చే ప్రతిష్టాత్మకంగా జనవరి 3 4 5వ తేదీలలో నిర్వహించబడుతున్న మూడవ ప్రపంచ తెలుగు మహాసభలో టెక్కలికి చెందిన దూసి భరత్ కుమార్ కు ప్రపంచ తెలుగు సభ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఆయన తెలుగు వైభవం గూర్చి మా తెలుగు తల్లి శీర్షిక న వ్రాసిన కవిత ను చదివి పలువురి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం నిర్వాహకులచే ధ్రువపత్రం, శాలువా, ప్రపంచ తెలుగు మహాసభల మెడల్ తో పురస్కారాన్ని అందుకున్నారు. ఈ పురస్కారం లభించడం పట్ల టెక్కలి శ్రీ ప్రజా చైతన్య కళా సమితి ప్రతినిధులు చిలుకు కృష్ణారావు, డి.ఎ.స్టాలిన్, యు గణపతి రావు, మూల తాతయ్య, బమ్మిడి కృష్ణారావు, ఎం పద్మనాభరావు, ఆర్. రమేష్ కుమార్, ఆర్.వి. రమణమూర్తి, వాడాడ శ్రీనివాస్, ఏ చిట్టన్న, గౌడు మోహనరావు, పూర్ణిమ మరియు సాహిత్య సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు జి వి రెడ్డి మాస్టారు, బొడ్డ అయ్యబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆముదాలవలసలో మహిళపై దాడి ,బంగారం చోరీ ,.




**ఆముదాలవలస, జనవరి 05, లక్ష్యం న్యూస్ :**
ఆముదాలవలస పట్టణంలో సోమవారం మహిళపై దాడి చేసి బంగారు గొలుసు దొంగిలించిన ఘటన కలకలం రేపింది. వేకువ జామున చంద్రయ్యపేటలో నివాసం ఉంటున్న కరణం సుజాత అనే మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి, ఆమె మెడలో ఉన్న 3.5 తులాల బంగారు చైన్ను లాక్కొని పరారైనట్లు ఆమె తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. అలాగే మహిళలు అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో కాపు తెంబూరు గ్రామ వాసి మృతి



**నందిగాం: జనవరి 5 లక్ష్యం న్యూస్ :**
విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం చింతల అగ్రహారం గ్రామ జంక్షన్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. మృతుడు శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం కాపు తెంబూరు గ్రామానికి చెందిన గజరావు నగేశ్(30) గా పోలీసులు గుర్తించారు. లగేజీ వ్యాన్ తో విజయవాడ వెళ్లి తిరిగి వస్తున్న నగేష్ జాతీయ రహదారి ప్రక్కన వాహనాన్ని ఆపి కాలకృత్యాల పూర్తి చేసుకుని రోడ్డు దాటుతుండగా.. గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన నగేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య భవాని తో పాటు ఐదేళ్ల పాప ఉన్నారు.

# భారత్ గ్రామీణ గృహం ...125 రోజులు కార్యక్రమం పై అవగాహన

**పాతపట్నం జనవరి 5 లక్ష్యం న్యూస్ :**
శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు, వికసిత్ భారత్ ఏ గ్రామీణ గృహం 125 రోజుల కార్యక్రమంలో భాగంగా, గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలుపై మెలియాపుట్టి మండలం వెంకటాపురం సచివాలయంలో కొత్తూరు మరియు వెంకటాపురం గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సచివాలయ అధికారులు, పంచాయతీ సెక్రటరీ శంకరరావు,ఫీల్డ్ అసిస్టెంట్ ధనుంజయరావు పాల్గొని గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రజలకు కలిగే ప్రయోజనాలపై వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి,మాజీ ఎం.పి.పి.భైరిసింగి. లక్ష్మీనారాయణ, జెడ్పిటిసి గూడ యెండయ్య, కొత్తూరు సర్పంచ్ గూడ వసంత, వెంకటాపురం సర్పంచ్ బెజ్జి జయమ్మ, సర్పంచ్ ప్రతినిధి బెజ్జి పాపారావు, మెలియాపుట్టి మండలం గిరిజన నాయకురాలు భైరిసింగి ధరణి,వార్డు సభ్యులు సవర




చక్రపాణి పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి,ఉపాధి హామీ పనుల అమలు, గ్రామాలలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించబడింది. గ్రామ ప్రజలు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెండు పంచాయతీలకు చెందిన మెట్స్,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనవరి 7న నరసన్నపేట సంగీత విశ్వవిద్యాలయంలో త్యాగరాజ ఉత్సవాలు

**ఆముదాలవలస, జనవరి 05 ; లక్ష్యం న్యూస్ :**
శ్రీకాకుళం జిల్లా సంగీత లోకానికి పరిచయం అవసరం లేని పేరు పొన్నాన శ్రీరాములు నాయుడు వయోలిన్ విద్వాంసులుగా ఆయన ప్రస్థానం అనన్య సామాన్యం. విద్వాంసునిగా ఎంత ఖ్యాతి గడించారో మంచి గురువుగానూ అంతే కీర్తిని గాంచారాయన. చిన్నతనంలోనే దృష్టిని కోల్పోయిన ఆయనను వారి పెద్దనాన్నగారైన పొన్నాన వీరన్నాయుడు ఆయనకు ఒక జీవనాన్ని కల్పించాలన్న తలంపుతో సంగీత విద్యను అభ్యసింపజేయగా పట్టుదలతో తనకున్న శారీరక లోపాన్ని మనస్థైర్యంతో అధిగమించి, ఆ రోజుల్లోనే టెన్త్ మరియు విజయనగరం మహారాజా కాలేజీలో ద్వారం వారి శిష్యరికంలో వైలిన్ వాద్యంలో డిప్లమో పూర్తి చేసి, ఎన్ని ఉద్యోగ అవకాశాలు వచ్చినా తన విద్య తన స్వంత ప్రాంతాన్ని పరిమళింపజేయాలనే సదుద్దేశ్యంతో తిరిగి నరసన్నపేట చేరి 1974లో శ్రీ శారద సంగీత అకాడమీ స్థాపించారు. ఆనాటి నుండి ఎందరో విద్యార్థులకు సంగీత విద్యా దానం చేసి వారి జీవితాలను కళామయం చేశారు. ఆ విద్యతోనే తమ జీవనాన్ని సాగిస్తున్న వారు ఎందరో.. 1976లో కర్ణాటక సంగీత త్రిమూర్తుల్లో ఒకరు సంగీతజ్ఞులందరికి ఆరాధ్యులు అయిన శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధనోత్సవాలను విద్యార్థులు మరియు పురజనులు సహకారంతో శ్రీరాములునాయుడు గారు ప్రారంభించడం జరిగింది. అప్పటినుండి అది ఒక సంగీత యజ్ఞంలా కొనసాగుతూనే ఉంది. వర్ధమాన విద్వాంసుల నుండి ప్రఖ్యాతి చెందిన ఎందరో విద్వాంసులు ఈ ఆరాధన ఉత్సవాల్లో పాల్గొన్నవారే. 2020 నవంబర్ 12న శ్రీరాములనాయుడు ఆ సంగీత సరస్వతి పాదాలను చేరగా వారి తర్వాత ఈ సంగీత సేవను ఆయన కుమార్తె అయిన పొన్నాన ప్రియంవద చేపట్టారు. చిన్నతనం నుండే తండ్రి ఒడిలో సరిగమలు




నేర్చిన ఆమె సంగీతాన్ని తన వృత్తిగా, ప్రవృత్తిగా ఎంచుకున్నారు. శాస్త్రీయ, లలిత, భక్తి సంగీతాలలో డిప్లమోలు, పీ.జీ చేసి, పీహెచ్డీ చేస్తూనే టెక్కలి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సంగీత ఉపాధ్యాయునిగా స్థిరపడ్డారు. డాక్టర్ మండపాక శారద వద్ద సంగీతములో మెళుకువలు నేర్చిన ఆమె చిన్నతనం నుండే తండ్రితో పాటు ఎన్నో సంగీత కచేరీలలో పాల్గొని గుర్తింపు తెచ్చుకున్నారు. భక్తి సంగీతంలో AIR B High ఆర్టిస్టుగా గుర్తింపును పొందారు. తన తండ్రే తన గురువు, దైవం అయిన చేత ఆయన ప్రారంభించిన ఆ సంగీత యజ్ఞం ఎప్పుడు ప్రజ్వరిల్లుతూనే ఉండాలని, ఆయన ఆశయాలే పునాదిగా స్థాపించిన సంగీత పాఠశాల,ఒక ఆలయం అని తలచి 10. 12 .2020 న తన తల్లి అయిన పొన్నాన లక్ష్మి అనుమతితో, ఆమె అధ్యక్షతన,తన భర్త అయిన టి.బ్రహ్మాజీ మరియు మరికొందరు శ్రేయోభిలాషుల సహకారంతో శ్రీ శారద సంగీతాలయం గా చేసి తన తండ్రి మరియు గురువునకు నివాళి అర్పించారు. తన తండ్రిగారు ఎంతో భక్తి శ్రద్ధలతో చేసే త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను ఆయన వారసురాలిగా ప్రియంవద కూడా నిర్విరామంగా కొనసాగించడం ఎంతో అభినందనీయం. శ్రీ శారదా సంగీతాలయంలో ఆమె శిక్షణలో ఎందరో విద్యార్థులు సంగీత విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాలలో నేరుగానే కాక అంతర్జాలం ద్వారా కూడా సంగీత విద్యావ్యాప్తి జరుగుతుండడం ఎంతో ముదావహం. ఇక్కడ నేర్చుకుంటున్న విద్యార్థులు అనతికాలంలోనే సంగీతంలో మంచి నైపుణ్యాన్ని కనబరచడం గమనార్హం. తమ సంగీతాలయంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఎంతో శ్రద్ధగా విద్యను అభ్యసిస్తూ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో సంగీత ప్రదర్శనలు ఇస్తున్నారని, ఈ మధ్యనే ఆకాశవాణి విశాఖపట్నం వారు నిర్వహించిన ఆడిషన్స్ లో 'నామ సంకీర్తనం' విభాగంలో తమ సంగీతాలయ విద్యార్థి బృందం (బి నాగేశ్వరి, బి కల్పన,కె వైకుంఠరావు,వి నీరజ, డి పూర్ణిమ,ఎస్ జయలక్ష్మి) గ్రేడ్ సంపాదించగా, లలిత సంగీతంలో మరొక విద్యార్థిని వి నీరజ ఆకాశవాణి గుర్తింపును పొందింది. చిన్నారి బి శ్రీరిధి విజయనగరం రోటరీ క్లబ్ వారు నిర్వహించిన పోటీలలో శాస్త్రీయ ,భక్తి సంగీతాలలో ప్రథమ,ద్వితీయ బహుమతులు పొందగా ,మరొక చిన్నారి పి స్నేహిత ప్రఖ్యాత సంగీత విద్వన్మణి పద్మభూషణ్ డాక్టర్ సుధా రఘునాథన్ సంస్థ అయిన సుధార్ణవం నిర్వహించే 'శ్రావ్య సీజన్ 6' లో పాల్గొని వేల మందితో పోటీపడి ఫైనల్ కు చేరి ఈ నెలలో జరగనున్న చివరి అంకంలో తలపడనుంది. జనవరి 7 న బుధవారం శ్రీ శారద సంగీతాలయం త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను నిర్వహించుకోవడానికి సిద్ధమౌతోంది. ఈ సందర్భంగా ఇది తన తండ్రి ప్రారంభించిన తర్వాత జరుగుతోన్న 50వ ఆరాధన ఉత్సవం కనుక మరింత ప్రత్యేకత సంతరించుకుందని ప్రియంవద సంతోషం వ్యక్తం చేశారు.

# ముచ్చింద్ర గ్రామంలో ఏడు లక్షలతో సిసి రోడ్డు.





**ఇచ్ఛాపురం : జనవరి 05 లక్ష్యం న్యూస్ :**
ఇచ్ఛాపురం మండలం ముచ్చింద్ర పంచాయతీ ముచ్చింద్ర గ్రామంలో సాడి జగన్నాథం టు నీలగిరి కృష్ణ సాహూ ఇంటి వరకు 90 మీటర్లు రోడ్డుని ఏడు లక్షల వ్యాయంతో కూటం ప్రభుత్వం నాయకులు సమక్షంలో భూమి పూజ చేసి సి సి రోడ్డు ప్రారంభించి ఉన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన రెడ్డి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మా గ్రామంలో సుమారు 18 నెలల్లో కోటి రూపాయలతో రోడ్లు వేయడం గ్రామ ప్రజలు ఎంతో సంతోషపడుతున్నారు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ పనితీరు చూసే పంచాయతీలో ప్రజలందరూ కూటం ప్రభుత్వానికి హర్షహత్తం చేస్తున్నారో ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు జనసేన నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు, అలానే ముచ్చంద్ర పంచాయతీలో గ్రామసభ నిర్వహించిన గ్రామ స్వరాజ్ డెవలప్మెంట్ ఆఫీసర్ అజయ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది,ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ తిప్పన దుర్యోధన రెడ్డి మాట్లాడుతూఉపాధి వేతన దారులు పనిదినాలు 125 చేస్తున్నారని, రైతులు కు సంబంధించిన పనులు చేయడం ప్రభుత్వం ప్రతి పని చేయాలని నిర్ణయించడం జరిగింది కనుక ప్రజలు అందరు ప్రభుత్వం మంజూరు చేసిన పనులు సద్వినియోగం చేసు కోవాలి, ప్రభుత్వం యొక్క లబ్ది పొందాలి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కూటమ నాయకులు మహిళలు, రైతులు, పాల్గొన్నారు.

# 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి ధాన్యం డబ్బులు -మంత్రి: నాదెండ్ల మనోహర్

**శ్రీకాకుళం: జనవరి 5 లక్ష్యం న్యూస్ :**
రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు జమ చేస్తున్నామని, రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సోమవారం శ్రీకాకుళం జిల్లాలో పర్యటించిన ఆయన పలు ధాన్యం సేకరణ కేంద్రాలను, గోదాములు, రైస్ మిల్లులను తనిఖీ చేసి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. మంత్రి తన పర్యటనలో భాగంగా తొలుత అరసవెల్లిలోని మండల స్థాయి పౌరసరఫరాల గోదామును తనిఖీ చేశారు. అక్కడ అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రజా పంపిణీ వ్యవస్థ (పి డి ఎస్) ద్వారా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్న చక్కెర ప్యాకెట్లను స్వయంగా తూకం వేసి పరిశీలించారు. అనంతరం గార మండలం రామచంద్రాపురంలోని శ్రీనివాస రైస్ మిల్లును సందర్శించి మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణపై రామచంద్రాపురం పరిసర గ్రామాల్లో రైతులతో ముచ్చటించగా, డబ్బులు కేవలం 4 గంటల్లోనే పడ్డాయని రైతులు చెప్పడంతో మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. మిల్లుల వద్ద తరుగు, తేమ పేరుతో వేధింపులు ఉన్నాయా అని ఆరా తీయగా, అలాంటి ఇబ్బందులేమీ లేవని రైతులు బదులిచ్చారు. గత ప్రభుత్వ బకాయిలను మేమే తీర్చాము:గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన సుమారు రూ. 1674 కోట్ల ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే పూర్తిగా చెల్లించి రైతులను ఆదుకుందని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే రూ. 1000 కోట్లు, రెండో నెలలో మిగిలిన రూ. 674 కోట్లు విడుదల చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలును లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ పూర్తయిందని తెలిపారు. దీని ద్వారా సుమారు 6 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ. 9,300 కోట్లను కేవలం 24 గంటల్లోనే జమ చేశామని వివరించారు. ఇక శ్రీకాకుళం జిల్లా విషయానికొస్తే.. 6.50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గానూ ఇప్పటివరకు 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రూ. 1200 కోట్లను రైతుల ఖాతాలకు చేరవేశామన్నారు. జిల్లాలో మిగిలిన 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు, మిల్లర్లకు, హమాలీలకు ఎలాంటి




ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. కొత్త సంస్కరణలు.. మరిన్ని సౌకర్యాలు:సిమ్మపేట గ్రామంలో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. రైతులకు ఉచితంగా తార్పాలిన్లు పంపిణీ చేస్తున్నామని, పట్టణాల్లో ప్రయోగాత్మకంగా రూ. 20కే కిలో గోధుమపిండి అందిస్తున్నామని తెలిపారు. స్పందనను బట్టి ఈ పథకాన్ని గ్రామాలకు విస్తరిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 34 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లకు సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నామని గుర్తుచేశారు. ఎమ్మెల్యే గొండు శంకర్ కృషితో ఈ ప్రాంత సమస్యలు పరిష్కారమవుతున్నాయని కొనియాడారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. తుపాను ప్రభావంతో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, పక్కా ప్రణాళికతో ధాన్యం సేకరణను వేగవంతం చేశామని వివరించారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. గతంలోలా వాహనాల కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, 15 రోజుల్లో ఎప్పుడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ ఎండీ సేనాపతి ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో సాయి ప్రత్యూష, జిల్లా పౌర సరఫరాల అధికారి జి. సూర్య ప్రకాశరావు, మేనేజర్ వేణుగోపాల్, శ్రీకాకుళం తహసీల్దార్ గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P.
and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO